# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 11 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 253 / పేజీలు : 8 / వెల : రూ.5/-




కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ..



## దేశానికి తీరని లోటు ఇది

- భారత పారిశ్రామికరంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శం
- ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు
- కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సేవలు అనిర్వచనీయం
- టాటా గ్రూప్ సంస్థల కుటుంబసభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి
- రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది
- ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు : పవన్ కల్యాణ్

2లో

**అమరావతి:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్‌టాటా మరణంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. రతన్ టాటా సేవలను కొనియాడుతూ ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్ట్ పెట్టారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అన్నారు. "ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ గౌరవ ఛైర్మన్, పద్మ విభూషణ్ శ్రీ రతన్ టాటా గారి మరణం భారతదేశానికి తీరని లోటు. భారత పారిశ్రామికరంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శంగా నిలిచారు. ఆయన నేతృత్వంలో ఉప్పు మొదలుకొని, విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం

## కేంద్ర పన్నుల్లో తెలంగాణ.. ఏపీ..
# వాటా విడుదల

**మొత్తంగా రూ.1,78,173 కోట్లు పన్ను వాటాను విడుదల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ**

- ముందస్తు వాటాగా రూ.89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల
- ఇందులో తెలంగాణకు రూ.3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,211 కోట్లు విడుదల

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.1,78,173 కోట్లు పన్ను వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.




దిల్లీ: కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.1,78,173 కోట్లు పన్ను వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ముందస్తు వాటాగా రూ.89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,211 కోట్లు విడుదల చేసింది.




### తెలంగాణ, ఏపీ కేడర్ విభజనపై కేంద్రం
## కీలక నిర్ణయం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ..2వ పేజీలో

**దిల్లీ :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేటాయించాలన్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతితో పాటు ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిషేక్ మొహంతి తదితరులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారి అభ్యర్థనను కొట్టిపారేసిన కేంద్రం



### సూర్యప్రభ వాహనంపై...
## దర్శనమిచ్చిన శ్రీవారు

- ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు
- సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు..ప్రకృతికి చైతన్యప్రదాత
- చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి.. సాగరుడు ఉప్పొంగుతాడు
- చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది

2లో

శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు మాడ వీధుల్లో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.



ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు,



### దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా
## అంత్యక్రియలు పూర్తి

బిజినెస్ టైకూన్, టాటా గ్రూప్స్ మాజీ ఛైర్మన్ రతన్ టాటా (86) బుధవారం అర్ధరాత్రి 11.30 గంటలకు తుది శ్వాస విడిచారు. చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు.

**రతన్ టాటాకు కడసారి నివాళి అర్పించిన దిగ్గజాలు..**

రతన్ టాటా పార్థివ దేహం ముంబైలోని ఎన్‌సీపీఏ నుంచి వర్లి శ్మశాన వాటికకు చేరుకుంది. కొద్దిసేపట్ల రతన్‌టాటా అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అధికార లాంఛ నాలతో నిర్వహించనున్న రతన్ టాటా అంత్యక్రిలు.. దిగ్గజాలు కడసారి నివాళులు అర్పించారు.

**రతన్ టాటాకు అంబానీ కుటుంబం నివాళులు...**

అంబానీ కుటుంబం రతన్ టాటాకు నివాళులర్పించింది. ముఖేష్ అంబానీ, నీతా అంబానీ, ఆకాష్ అంబానీ, శ్లోకా అంబానీ తదితరులు ఈ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. దేశం ఒక మంచి వ్యాపారవేత్తను కోల్పోయిందని అన్నారు.

**భారత్ ఒక దిగ్గజాన్ని కోల్పోయింది – గౌతమ్ ఆదానీ..**

భారతదేశం ఒక దిగ్గజాన్ని కోల్పోయిందని, ఆధునిక భారతదేశ మార్గాన్ని పునర్నిర్వచించిన దార్శనికుడని గౌతమ్ ఆదానీ అన్నారు. రతన్ టాటా కేవలం వ్యాపార నాయకుడే కాదు, గొప్ప వ్యక్తి అని ఆదానీ తన ఎక్స్‌లో పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయనలాంటి లెజెండ్‌లు చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.

### రతన్ టాటా మృతికి ఏపీ క్యాబినెట్...
# సంతాపం..!

**అజెండా అంశాలపై చర్చను క్యాబినెట్ వాయిదా వేసింది**

**రతన్ టాటా భౌతికకాయానికి చంద్రబాబు నివాళి**

- కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు
- రతన్ టాటా మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటు
- ముంబయిలోని వర్లి శ్మశానవాటికలో అంత్య క్రియలు
- మహారాష్ట్ర ప్రభుత్వం.. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు


దిగ్గజ పారిశ్రామిక వేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు.







**ముంబయి:** ఏపీ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ ముగిసింది. అజెండా అంశాలపై చర్చను క్యాబినెట్ వాయిదా వేసింది. రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించింది. భేటీకి ముందు ఆయన చిత్రపటం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రులు నివాళి అర్పించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ముంబయికి బయలుదేరారు.. దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో ఉంచారు. మరికాసేపట్లో రతన్ టాటా అంతిమయాత్ర ప్రారంభం కానుంది. ముంబయిలోని వర్లి శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.



సూర్య

శుక్రవారం 11 అక్టోబర్, 2024

### తెలంగాణ, ఏపీ కేడర్ విభజనపై...

# కేంద్రం కీలక నిర్ణయం

**(మొదటిపేజీ తరువాయి)** వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని తాజాగా ఆదేశించింది. మొత్తం ఐదుగురు ఐఏఎస్, ముగ్గురు ఐపీఎస్ లను డీవోపీటీ తెలంగాణ నుంచి రిలీవ్ చేసింది. ఈనెల 16లోగా ఏపీలో చేరాలని ఆదేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అధికారులను ఏపీ, తెలంగా




ణలకు సర్దుబాటు చేసింది. అయితే వారిలో కొందరు మాత్రం అభ్యంతరాలను వ్యక్తం చేశారు. వివిధ కారణాలను చూపిస్తూ తమను తెలంగాణ కేడర్‌కు మార్చాలని కోరారు. ఇదే విషయంపై గతంలో క్యాట్‌ను కూడా ఆశ్రయించారు. వారి అభ్యర్థనను అంగీకరించిన క్యాట్.. వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత మార్చి నెలలో దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. అభ్యర్థనలను మరోసారి పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం.. విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌ను నియమించి, వీరి అభ్యర్థనలను కేంద్రం పరిశీలించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం.. అధికారుల అభ్యర్థనలను తోసిపుచ్చుతూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

## దేశానికి తీరని లోటు ఇది

**(మొదటిపేజీ తరువాయి)** తెలియచేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబసభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను" అని పవన్‌కల్యాణ్ తెలిపారు.

### పల్నాడు జిల్లాలో 'ఐసీఐసీఐ' అక్రమాలపై

# సీఐడీ విచారణ

**పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట ఐసీఐసీఐ బ్యాంకు శాఖల్లో జరిగిన అక్రమాలపై సీఐడీ విచారణ చేపట్టింది.**

**చిలకలూరిపేట:** పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట ఐసీఐసీఐ బ్యాంకు శాఖల్లో జరిగిన అక్రమాలపై సీఐడీ విచారణ చేపట్టింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్న




బాధితులను మోసం చేసిన వ్యవహారంలో చిల కలూరిపేట బ్యాంకు సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. ఖాతాదా రుల ఎఫ్‌డీలు దారి మళ్లించడంలో ఉన్న పాత్ర, ఎంత మొత్తంలో నగదు దారి మళ్లించారనే విషయంపై ఆరా తీస్తున్నారు. మోసపోయిన ఖాతాదారులకు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అండగా నిలిచారు. బాధితులకు న్యాయం చేయాలని బ్యాంకు అధికారులను ఆయన కోరారు. బాధితులు రెండు నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ ఖాతాకు జమ కాకపోవడంతో ఇటీవల బ్యాంకుకు వెళ్లి నిలదీశారు. ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల బాండ్లు చెల్లవని.. అందులో నగదు, బంగారం లేదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో హతాశులయ్యారు. మోసపోయామని గుర్తించి, పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు ఈ కేసును సీఐడీకి అప్పగించారు.

## సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు

**(మొదటిపేజీ తరువాయి)** చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్య, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయని నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మలయప్పస్వామి వారు చంద్రప్రభ వాహనంపై విహరించి భక్తకులకు అభయమివ్వనున్నారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది.

## రతన్ టాటాకు ఇద్దామనుకున్నాడు..

కానీ అనుకోకుండా ఇలా..

**భారత పారిశ్రామిక రంగానికి అతను ఓ పర్యాయపదం.. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా.. అటువంటి మేలు శిఖరం ఇక ఈ లోకంలో లేదన్న చేదు నిజం అందరినీ కలిచివేస్తోంది. విశాఖకు చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ వేసిన కళా రూపాన్ని రతన్ టాటాకు అంకితమిద్దామని సిద్ధమయ్యాడు.**



భారత పారిశ్రామిక రంగానికి అతను ఓ పర్యాయపదం.. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా.. అటువంటి మేలు శిఖరం ఇక ఈ లోకంలో లేదన్న చేదు నిజం అందరినీ కలిచివేస్తోంది. విశాఖకు చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ వేసిన కళా రూపాన్ని రతన్ టాటాకు అంకితమిద్దామని సిద్ధమయ్యాడు. ఇంతలోనే ఇలా ఈ లోకాన్ని రథం టాటా వీడి వెళ్లడంతో ఆ చిత్రకారుడు నివాళులర్పించాడు. సహజంగా చిత్రకారులు కళాకారులు వాళ్ల అభిరుచులకు అనుగుణంగా కళాఖండాలు తయారుచేస్తారు. మోకా విజయ్ కుమార్ మాత్రం కాస్త భిన్నం. చిత్రకళతో అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించడంతోపాటు.. పదిమందికి ఆ చిత్రకళను నేర్పుతూ.. చిత్రకళతో దేశమంతా ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో చిత్రాలు వేస్తున్నాడు మోకా విజయ్ కుమార్. ఆరోగ్యకరమైన చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తూ.. మిల్లెట్స్‌తో వందల చిత్రాలు రూపొందించాడు. మోకా విజయ్ కుమార్ అనేక ప్రముఖుల చిత్రపటాలు తన స్వహస్తలతో తీర్చిదిద్దాడు. అది కూడా చిరుధాన్యాలతో చక్కగా రూపొందించాడు. భారత పారిశ్రామిక దిగ్గజం రథం టాటా చిత్రపటాన్ని కూడా అద్భుతంగా తీర్చిదిద్దాడు మోకా విజయ్ కుమార్. ఐదు రకాల చిరుధాన్యాల వినియోగించి.. 12 రోజుల పాటు శ్రమించాడు. కొర్రలు, సామలు, రాగులు, నల్ల సామలు, అరికెలు వినియోగించి అద్భుతమైన కళాఖండాన్ని తీర్చిదిద్దాడు. రతన్ టాటాకు బహుమతిగా ఇచ్చేందుకు మెయిల్ కూడా చేసి.. అతని అపాయింట్మెంట్ కోసం వేచి చూస్తున్నాడు. ఇంతలోనే రతన్ టాటా ఇలా కనుమయడం తనను కలచివేసిందని అంటున్నాడు. అవకాశం ఇస్తే రతన్ టాటా కుటుంబానికి ఈ చిత్రాన్ని అందజేసి తన వంతు నివాళులర్పిస్తానని విజయ్ తెలిపాడు. విశాఖకు చెందిన విజయ్ కుమార్ రైల్వే ఉద్యోగి. చిన్నప్పటి నుంచి కళలు అంటే ఇష్టం. ఎన్నో రకాలైన కలలో కలఖండాలు తయారు చేసి అందరి మన్ననలు పొందారు.

### చిగురిస్తున్న ఆశలు..

# సినిమా చెట్టుకు మళ్లీ ఇగుర్లు..!

**గోదారి గట్టు మీద ఉన్న సినిమా చెట్టు మళ్లీ చిగురిస్తోంది. తెలుగు సినిమా ప్రేక్షకులను అలరించిన 150 ఏళ్ల సినిమా చెట్టు మళ్లీ చిగురుస్తుందని ఆశతో కుమారదేవం వాసులు ఎంతగానో మురిసిపోతున్నారు.**

మనిషిని ఆశ బతికిస్తుందంటారు. ఆశ లేని జీవి ఉన్నతిని సాధించటం కూడా సాధ్యం కాదు. అన్ని సుఖాలను వదులుకుని సన్యాసం స్వీకరించిన వారికి సైతం భగవంతుడిని చేరుకోవాలనే ఆశ ఉంటుంది. అందుకే మనిషి చివర వరకు ఆశను కోల్పోకూడదంటారు. కేవలం మనిషి మాత్రమే కాదు సృష్టిలో చెట్లు సైతం ఇదే స్పష్టం చేస్తుంటాయి. గాలికి ఎగురుతూ వచ్చిన ఒక బీజం కఠినమైన రాయిపై పడినా పరిమితమైన వనరులతో అది మొక్కగా మొలిచి మానుగా ఎదుగుతుంది. ఇది ఇప్పటికి సజీవ సాక్ష్యంగా మన కంటికి సినిమా చెట్టు రూపంలో కనిపిస్తున్న సత్యం. గోదారి గట్టు మీద ఉన్న సినిమా చెట్టు మళ్లీ చిగురిస్తోంది. తెలుగు సినిమా ప్రేక్షకులను అలరించిన 150 ఏళ్ల సినిమా చెట్టు మళ్లీ చిగురుస్తుందని ఆశతో కుమారదేవం వాసులు ఎంతగానో మురిసిపోతున్నారు. తమ ఊరికి అత్యంత ప్రాధాన్యత తెచ్చి పెట్టిన ఈ చెట్టు మళ్లీ చిగురుస్తుందని ఊళ్లో ఎక్కడ చూసినా జనాలు సంతోషంతో చెప్పుకుంటున్నారు. గోదావరి వరదల కారణంగా గట్టు కోతకు గురికావడంతో ఈ చెట్టు ఇటివల కూలిపోయింది. ఈ ఘటన కేవలం కుమారదేవం ప్రజలకు మాత్రమే కాదు, తెలుగు సినీ ప్రముఖులను సైతం దిగ్భ్రాంతికి గురి చేసింది. ఎందుకంటే గోదావరితో అనుభంధం ఉన్న ప్రతి ఒక్కరికి సినిమా చెట్టుతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుభంధం పెనవేసుకుంది. అందుకే ఇది కేవలం ఒక నిద్ర గన్నేరు చెట్టుగా మాత్రమే కాదు సినిమా చెట్టుగా అవతరించింది. ఒక చెట్టుకు రక్షణ కావాలంటే అక్కడ అక్కడ ఒక దేవుడి విగ్రహం ఉంటే సరిపోతుంది. ఎందుకంటే సెంటిమెంట్‌తో ఎవ్వరూ ఆవిగ్రహాన్ని కదిలించారు, చెట్టును తొలగించారు. కాని ఇలాంటి వాదనలకు భిన్నంగా వెండితెర మీద ఆకుపచ్చగా విరిసిన వృక్షరాజంను కాపాడాలని అటు అధికారులు, ఇటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. మళ్లీ చిగురిస్తే తమ ఊరికి పూర్వ వైభవం వస్తుందని గ్రామస్తులు అంతా ఆశించారు. ఎన్నో సంవత్సరాలుగా నీడను పంచిన నిద్ర గన్నేరు చెట్టు శాశ్వతంగా నిద్ర పోయిందన్న విషాద వార్త




మరికొద్ది రోజుల్లోనే చెరిగిపోనుంది. ఏ గోదారి గట్టు మీద అయితే సినిమా చెట్టు ఒరిగిపోయిందో తిరిగి అక్కడే మరో వందేళ్ల పాటు బ్రతకడానికి చిగుళ్లను తొడుక్కుంటుంది. తరతరాలకు నీడను పంచి ఊరి జనాలతో మమేకమైన ఈ చెట్టు మళ్లీ లేలేత చిగుళ్ళతో ఊపిరి పోసుకుంటుంది. ఈ సినిమా చెట్టు బ్రతికించడానికి చేస్తున్న ప్రయోగాలలో రాజమహేంద్రవరం రోటరీ సభ్యుల కృషిని మనం కొనియాడాలి. రోటరీ సభ్యులు చెట్టు మానులను కట్ చేసి రసాయన ప్రక్రియ ద్వారా ఈ చెట్టుకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. ఈ రసాయన ప్రక్రియకు 50 రోజుల సమయం పడుతుందని తొలుత అందరూ భావించారు. అయితే కేవలం 30 రోజుల్లోనే చెట్టుపై చిన్న చిన్న చిగురులు కనిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే వస్తున్న లేత లేత పిలకలను చూసి ప్రకృతి ప్రేమికులు పరవశిస్తున్నారు. ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకున్న ఈ చెట్టు, 150 సినిమాలకు వేదికైన ఈ మహావృక్షం కూలగానే ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్నవారు సైతం విలవిల్లాడిపోయారు. ప్రస్తుతం ఇది వివిధ చికిత్సల ఫలితంగా పునర్జీవం పోసుకుంటుంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవంలోని ఈ సినిమా చెట్టు వేరు నుండి రెండుగా చీలిపోయి గత ఆగస్టు నెలలో గోదావరిలోకి పడిపోయింది. రాజమహేంద్రవరం రోటరీ క్లబ్ ఆఫ్ ఐకాన్స్ వారు తక్షణమే స్పందించి చెట్టు పడిపోయిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వెనువెంటనే ఆ చెట్టు బతికేందుకు వీలుగా తగిన చర్యలు చేపట్టారు. అనంతరం చెట్టు వేర్లు, కొమ్మలు కత్తిరించే ప్రక్రియ ప్రారంభించారు. చెట్టుకు సంబంధించి వివిధ ప్రదేశాలలో పలు రసాయన మిశ్రమాలను అద్దారు. అవి పూసిన తరువాత గాలి, ధూళి తగలకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కాండం కొమ్మల భాగాల్లో ఆకుపచ్చని ఆకులతో పచ్చని చిగుళ్ళు ఏర్పడ్డాయి. మరో నెల రోజుల్లో సినిమా చెట్టు యేపుగా పెరిగే పరిస్థితి అయితే నెలకొంది. చెట్టు గోదావరి గట్టును చేర్చి ఉండటం, ఆ ప్రదేశం కొద్దికొద్దిగా కోతకు గురవడం, ఇటీవల కురిసిన వరుస వర్షాలతో పనులకు తీవ్ర ఆటంకం కలిగినా రోటరీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి చెట్టుకు అవసరమైన రసాయనాలు అందించడంలో ప్రతిభ కనబరిచారు. వాతావరణం అనుకూలిస్తే వచ్చే అక్టోబర్ నాటికి పదిమంది కూర్చుని చెట్టు కింద సేదతీరే పరిస్థితి వస్తుందని రోటరీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చెట్టు మళ్లీ బ్రతకాలని కోరుకున్న ప్రతిఒక్కరికి ఇది సంతోషం కలిగిస్తున్న వార్త. వృక్షో రక్షతి రక్షితః అంటారు. చెట్లను మనం రక్షిస్తే అవి మనలను కాపాడతాయని పెద్దలు ఎపుడో చెప్పారు కదా..!

### ఎస్సై వేధిస్తున్నాడంటూ.. స్టేషన్‌లోనే...

## మహిళా ఏఎస్సై ఆత్మహత్యాయత్నం

**మెదక్ జిల్లా చిలిప్‌చేడ్ పీఎస్‌లో మహిళా ఏఎస్సై ఆత్మహత్యాయత్నం చేసింది. ఎస్ఐ యాదగిరి తనను కక్షపూరితంగా వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ పురుగుల మందు తాగింది. తోటి సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు.**



మెదక్ జిల్లా చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్‌లో ASI సుధారాణి ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. ఎస్ఐ యాదగిరి వేధిస్తున్నారంటూ సుధారాణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. అప్రమత్తమైన సిబ్బంది.. ఆమెను జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఇక.. ఎస్ఐ వేధింపులపై ఆస్పత్రిలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ASI సుధారాణి. విధులకు హాజరవుతున్నా.. హాజరుకానట్లు కానిస్టేబుల్స్‌తో.. ఆబ్సెంట్ వేయిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. అటు.. ఎస్ఐ యాదగిరిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్ చేశారు. కాగా, ASI ఆత్మహత్యాయత్నం ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. అందరికీ రక్షణ కల్పించే మహిళా ఏఎస్ఐకి రక్షణ లేకపోతే సాధారణ మహిళలకు ఎలా రక్షణ కల్పిస్తారని పోలీసులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే గతంలోనూ ఏఎస్సై సుధరాణి ఆత్మహత్య చేసుకుంటున్నానని.. ముగ్గురు ఎస్ఐలను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఉన్నతాధికారులు ఇంటర్నల్ ఎంక్వైరీ చేస్తున్నారు. విచారణ తర్వాత అసలు నిజాలు బయటకు రానున్నాయి.

## కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ..

**ఎన్ని కోట్లో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే!**

విశాఖ వన్ టౌన్ లో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిస్తున్నారు. నాలుగు కోట్ల రూపాయల కరెన్సీ నోట్లతో కన్యకా పరమేశ్వరి గర్భగుడిని అలంకరించారు. అలంకరణలో రూపాయి నోటు నుంచి 500 రూపాయల నోటు వరకు ఇండియన్ కరెన్సీలో ఉన్న అన్ని నోట్లను అలంకరణలో వినియోగించారు. అంతేకాదు.. మహాలక్ష్మిగా



దర్శనమిస్తున్న అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి అలంకరించిన సువర్ణ చీర ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. బంగారు చీర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సువర్ణ ఆభరణాల అలంకరణలో అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిస్తున్నారు. సువర్ణ చీరతో పాటు ఆరు కిలోల బంగారు ఆభరణాలు, సువర్ణ పుష్పలు, బంగారు బిస్కెట్లు, బంగారు నాణేలను కూడా అలంకరణకు వినియోగించారు. అంతేకాదు..పది కిలోల వెండి వస్తువులతోనూ అలంకరణ అమ్మవారి సన్నిధిని విశేషంగా అలంకరించారు. తెల్లవారుజామున సుగంధ ద్రవ్యాలు పంచామృతాభిషేకలతో అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. ఈరోజు అష్టమి కావడంతో మహాలక్ష్మిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. లక్ష రూపాయల కరెన్సీతో మొదలై.. ఈ ఏడాది నాలుగు కోట్ల రూపాయల భక్తుల తెచ్చిన కరెన్సీతో అలంకరించామని ఆలయ ప్రధాన అర్చకులు కుమార శర్మ తెలిపారు. భక్తులు తీసుకొచ్చి అలంకరించిన సొత్తును తిరిగి భక్తులకు అందజేస్తామన్నారు. రెండున్నర లక్షలతో అలంకారం మొదలై.. ఇప్పుడు నాలుగు కోట్ల కరెన్సీకి చేరిందని చెప్పారు.

## ఉద్యోగులకు 'మీషో' ఆఫర్..

**9 రోజులు వేతనంతో కూడిన సెలవులు**

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ మీషో ఉద్యోగులకు భారీ ఆఫర్ ఇచ్చింది. 9 రోజుల పాటు వేతనంతో కూడిన సెలవులు ఇస్తున్నట్లు వెల్లడించింది. తమ సిబ్బంది రెస్ట్ తీసుకొని రీఛార్జ్ అయ్యేందుకు ఈ సెలవులు ఇస్తున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఈ సంస్థ ప్రకటించింది. వరుసగా నాలుగో ఏడాది ఈ తరహా బ్రేక్ ఇస్తున్నట్లు తెలిపింది. "9 రోజులపాటు ల్యాప్‌టాప్స్ ఉండవు. ఈ మెయిల్స్ రావు. స్టాండప్ కాల్స్ ఉండవు. ఉద్యోగానికి సంబంధించి ఎలాంటి పని ఉండదు. ఈ 'రెస్ట్ అండ్ రీఛార్జ్' బ్రేక్ అక్టోబర్ 26 నుంచి నవంబర్ మూడు వరకు ఉండనుంది. మా మెగా బ్లాక్‌బస్టర్ సేల్ తర్వాత.. పూర్తిగా విశ్రాంతి తీసుకొని, మాపై మేం దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చింది. కొత్త ఏడాదికి సరికొత్త శక్తిని కూడదీసుకునేందుకే ఈ బ్రేక్" అని మీషో సంస్థ వెల్లడించింది. ఇది చూసిన నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. ఈ విధానం ఎంతో సంతోషాన్నిస్తోందంటూ ప్రశంసించారు. సిబ్బంది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంత విలువ ఇస్తున్నారో దీనిని బట్టి తెలుస్తోందని మరికొందరు కామెంట్లు పెట్టారు.

## దాతల కోసం హైదరాబాదీ అథ్లెట్ ఎదురుచూపులు..

**విజయంలో అండగా నిలవాలంటూ..**

**ఈ గేమ్స్ డిసెంబర్ 1 నుంచి 7 వరకు థాయిలాండ్‌లో నిర్వహించనున్నారు. విజయ దీపికా పారా టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటేందుకు సిద్ధమైంది. అయితే, ఆర్థిక సమస్యలు వెంటాడుతుండడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తోంది.**

భారతదేశపు అతి పిన్న వయస్కురాలిగా, జాతీయ రజత పతక విజేతగా నిలిచిన 14 ఏళ్ల విజయ దీపికా గంగపట్నం.. ఎందరో క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచింది. క్రీడ పట్ల ఆమెకున్న అచంచలమైన అంకితభావానికి, మక్కువకు నిదర్శనంగా ఇప్పటికే ఎన్నో ఈవెంట్లలో సత్తా చాటింది. ఇప్పటి వరకు జాతీయస్థాయిలో ఆకట్టుకున్న విజయ దీపిక.. తొలిసారి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎదురుచూస్తోంది. ఈ క్రమంలోనే ఆమెకు 2024 వరల్డ్ ఎబిలిటీస్పోర్ట్స్ యూత్ గేమ్స్‌లో ఆడే అవకాశం దక్కింది. ఈ గేమ్స్ డిసెంబర్ 1 నుంచి 7 వరకు థాయిలాండ్‌లో నిర్వహించనున్నారు. విజయ దీపికా పారా టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటేందుకు సిద్ధమైంది. అయితే, ఆర్థిక సమస్యలు వెంటాడుతుండడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తోంది. థాయిలాండ్‌లో విజేత నిలిచేందుకు సహాయం చేయాలని కోరుతోంది.

**తల్లి ప్రోత్సాహంతో..** విజయ దీపిక తల్లిదండ్రులు గంగాపట్నం విజయ భాస్కర రాజు, అరుణ. విజయ తండ్రి భాస్కర రాజు ప్రస్తుతం హైదరాబాద్‌లో డిఫెన్స్‌లో అకౌంట్స్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి అరుణ ప్రస్తుతం గృహిణి. ఈమె ఒకప్పుడు వెటరన్ టెన్నిస్ ప్లేయర్. విజయ సోదరుడు విజయ్ తేజ్ జాతీయ స్థాయి టెన్నిస్ ప్లేయర్‌గా కొనసాగుతూనే మ్యూజిక్ ఆల్బమ్స్ చేస్తున్నాడు. ఇంట్లో క్రీడాకారులు ఉండడంతో.. విజయ దీపికకు క్రీడలపై ఆసక్తి పెరిగింది. అయితే, విజయ దీపిక ఆస్టియోజెనిసిస్ ఇంపెర్‌ఫెక్టా అనే జన్యుపరమైన వ్యాధితో జన్మించింది. దీంతో పుట్టిన నాటినుంచే ఈమె ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది. ఈ డిసీజ్ కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. అవాంతరాలు ఎదురైనా టేబుల్ టెన్నిస్‌లో మెరిసే స్టార్‌గా మారేందుకు ముందుకు సాగుతూనే ఉంది. తల్లి ప్రోత్సాహం ముందు అన్ని అడ్డంకులను ధీటుగా ఎదుర్కొని తన ఇష్టమైన టేబుల్ టెన్నిస్‌లో ముందుకు సాగుతుంది. బిడ్డ కదల్లేని స్థితిలో ఉన్నప్పటికీ తల్లి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కూతురును విజయ పథంలోకి తీసుకొచ్చింది.

**కదల్లేని స్థితి నుంచి.. ఛాంపియన్ వరకు..** ఈ డిసీజ్ కారణంగా ఎముకలను చాలా పెళుసుగా మార్చే పరిస్థితిలో ఉంది. మాములు కదలికలతో కూడా విరిగిపోయేలా ఉంటాయి. కానీ, విజయ దీపిక ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో 14 సంవత్సరాల వయస్సులోనే జాతీయ స్థాయి పతకాలను గెలుచుకునే చేసింది. ఫిబ్రవరి 2024లో ఇండోర్‌లో జరిగిన జాతీ య స్థాయి ఛాంపియన్‌షిప్‌లో విజయ దీపిక కల నెరవేరింది. ఆమె రెండు రజత పతకాలు, ఒక కాంస్యాన్ని గెలుచుకుంది. పారా టేబుల్ టెన్నిస్‌లో విజయ దీపిక వర్ధమాన తారగా మారింది.


# అమ్మవారి అనుగ్రహంతోనే ఎమ్మెల్యే గా ఎన్నికయ్యాను

**పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**భక్తులందరికీ సులభతర దర్శనం...దివ్యాంగులు, వృద్ధుల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**లోటుపాట్లను సరి చేసుకుంటాం...వచ్చే ఏడాది మరింత అద్భుతంగా నిర్వహిస్తాం**

**విజయవాడ అక్టోబర్ 10 సూర్య న్యూస్** గత దశాబ్ద కాలంలో ఇంద్రకీలాద్రి పర్వతంపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి ఏడాది జరిగే శరన్నవరాత్రి



మహోత్సవాలలో ఈ ఏడాది దసరా ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల అభిప్రాయం ప్రకారం 95 శాతం మంది భక్తులు రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లు అద్భుతమని ప్రశంసించడం రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిన అతిపెద్ద ప్రశంస అని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం జగన్మాత దుర్గాదేవి అలంకారాన్ని దర్శించుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ లో మాట్లాడుతూ... కనకదుర్గమ్మ వారు నివసిస్తున్న ప్రాంతానికి శాసన సభ్యునిగా ఎన్నిక కావడం దుర్గామాత అనుగ్రహమేనన్నారు. ప్రతి ఒక్కరికి సులభతర దర్శనం అందించేందుకు శాఖల మధ్య సమన్వయం కూడా బాగా కలిసొచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, ఇంద్రకీలాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో అందిస్తున్న సహకారం వల్లే భక్తులు ఎంతో సంతోషంగా దర్శనం చేసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో దేవస్థానంపై జరిగే అన్ని ఉత్సవాలలో... మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది చేసిన ప్రయోగాలన్నీ విజయవంతం అయ్యాయన్నారు. ముఖ్యంగా వీఐపీ దర్శనాల కోసం ప్రత్యేక సమయం కేటాయింపు, దివ్యాంగులను దర్శనానికి తీసుకెళ్లేందుకు ప్రయోగాత్మకంగా వినియోగించిన యంత్రాలు... పనితీరు మెరుగుపరిచేందుకు వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి చక్కదిద్దుతామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవాలయ సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం బహుకరించారు.

**3 లక్షల 50 వేల రూ విలువగల స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు**

# అందించిన ఇనుగూరు శంకర్ నారాయణ గుప్త

**గుంతకల్లు అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు విజయదశమి దేవీ నవరాత్రుల్లో భాగంగా ఇనుగూరు శంకర్ నారాయణ గుప్తా






ధర్మపత్ని ఇనుగూరు నాగరత్నమ్మ ఈ పుణ్య దంపతులు కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ మూర్తుల విగ్రహాలు స్వామి అమ్మవారి సేవకు తమిళనాడు కుంభ కోణంలో 3 లక్షల 50 వేల రూ విలువ గల ఉత్సవ విగ్రహాలు చేసి ఇవ్వడం జరిగినది. ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఆలయ ట్రస్ట్ సభ్యులు వీరికి సాదరంగా స్వాగతం పలుకుతూ.... ఆలయంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చన సేవ ఆలయ ప్రాంగణంలో రథం లో స్వామి అమ్మవార్ల పల్లకి సేవ చేయించి ఇనుగూరు శంకర్ నారాయణ గుప్తా నాగరత్నమ్మ దంపతులకు ఘనంగా శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు తోపాటు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహాన్ని ఇవ్వడం జరిగినది. అనంతరం శంకర్ నారాయణ మాట్లాడుతూ ఈ దేవస్థానం నందు స్వామి అమ్మవార్ల సేవకు ఉత్సవ మూర్తులను ఇవ్వడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాము. చాలా సంతోషంగా ఉందని స్వామి అమ్మ వారి కృప కటాక్షంతో మాకు మనుమడు జన్మించడం జరిగినది. నిరంతరం స్వామి అమ్మవారి సేవలోనే ఉంటామని అన్నారు. అనంతరం తలారి పరశురాముడు మాట్లాడుతూ స్వామి అమ్మవారి సేవకు విగ్రహాలు ఇచ్చిన ఇనుగురు శంకర్ నారాయణ గుప్త వీరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన మంచి మనసున్న వ్యాపారవేత్తగా పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో దేవస్థానాలకి విగ్రహాలు ఇవ్వడం గొప్ప మనసుకు నిదర్శనం అని అన్నారు. స్వామి అమ్మవార్ల ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఉండాలని కోరుతూ అలాగే దేవస్థానానికి అన్నదానానికి అభివృద్ధిలో భాగస్వాములై సహకరించిన భక్తులకు సేవకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది మన అందరి దేవస్థానం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట జరిగి 6 నెలలు లోనే ఎంతో ప్రసిద్ధి చెందిన దేవస్థానం వలె ఎంతో మంది భక్తులు రావడం ప్రతిరోజు విశిష్టత పూజలు జరగడం ఈ దేవస్థానానికి వస్తే ప్రశాంతత మనశ్శాంతి ఆధ్యాత్మికత కలుగుతుందని జరిగే రోజుల్లో మహా క్షేత్రంగా అవుతుందని అంతటి ప్రసిద్ధి గల స్థల చరిత్రలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగూరు శంకర్ నారాయణ కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు, ఆర్టీసీ శంకర్ ఓంశాంతి ప్రసాద్, శివ, రత్న, పత్తికొండ వాల్మీకి సంఘం నాయకులు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు నిత్య అన్నదాన సేవకులు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# స్మశాన వాటికి స్థలం కాపాడండి..!

**పామిడి అక్టోబర్ 10 సూర్య న్యూస్** పట్టణం లో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి ఐదు ఎకరాలు లో స్మశాన వాటిక స్థలం గతంలో ఉన్నది ఇప్పుడు ఆ స్థలం అన్యాక్రమైనందున



గురువారం తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి తెలుగు దేశం పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెదేపా నాయకులు ఆర్ ఆర్ రమేష్ బొమ్మ మోహన్ మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఎవరైనా మరణిస్తే స్మశాన వాటిక కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఎలాగైనా ప్రత్యేక దృష్టి సాధించి స్మశాన వాటిక స్థలంతో పాటు పామిడి పట్టణానికి డంపుయాడ్ కోసం స్థలం చూపించాలన్నారు స్మశాన వాటిక స్థలం చూపిస్తే ఆ స్థలంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతెలియజేసి స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఒక రూమ్ ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. మీరు ఎలాగైనా ప్రత్యేక చొరవ తీసుకొని చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బాబావలి ,తదితరులు పాల్గొన్నారు.


# దోచుకుంటున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు

**అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న జనం ...అధికారులంటే భయం లేదు**

**ప్రజలంటే గౌరవం లేదు- ఓట్లు వేసి వంద రోజులు దాటింది...దందా షురూ అయింది**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో శుక్రవారం నాటి నుంచి శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 45 రోజులు పాటు స్థానిక మున్సిపల్ గ్రౌండ్స్ లో ఎగ్జిబిషన్ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. అయితే టికెట్ ధర గెజిట్ కన్నా ఎక్కువ ధరకు అమ్ముతుందే వారు ఇప్పుడు ఏకంగా ఒక్కో తలపై ఇరవై రూపాయలు అమాంతం పెంచి టికెట్ ధర 50 రూపాయలు చేశారు. ఈ దందా కూటమి నాయలులదే. కనీసం పిల్లలకు టికెట్లు కొని తీరాల్సిందే అని నిర్వాహకులు నిర్మొహమాటంగా చెబుతున్నారు. ఎగ్జిబిషన్ అంటేనే ఆట,పాట,వినోద సౌకర్యాలతో విజ్ఞాన ప్రదర్శనశాల తో పాటు వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించే వేదిక. గెజిట్ ప్రకారం పిల్లలకు 15 రూపాయలు, పెద్దలకు 25 రూపాయలు చొప్పున వసూలు చేయాలి కానీ అదనంగా భారీగా ఛార్జి పెంచారు. ఇప్పటికే దసరా ఉత్సవాలు దేశంలోని కలకత్తా నగరం తర్వాత దసరా శరన్నవరాత్రులకు ప్రొద్దుటూరు ఘనంగా జరుగుతాయి. అంతగా ప్రాచుర్యం పొందిన దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆ దేవి పేరుతో ప్రారంభమైన ఎగ్జిబిషన్ అధిక ధరల కారణంగా ప్రజలను నిరుత్సాహానికి గురిచేస్తోంది. శరన్నవరాత్రుల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ప్రొద్దుటూరుకు ప్రతిరోజు దర్శనార్థం వస్తారు. ఉత్సవాల సందర్భంగా బస్సులను సైతం ఆ






మార్గంలో తిరువనివ్వరు. అటువంటి దసరా పండుగ సందర్భంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్ను తిలకించేందుకు వచ్చిన పెద్దలు పిల్లలు అంత ధరలను చెల్లించలేక నీరుత్సాహంగా వెళ్ళిపోతున్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణను ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీకి చెందిన అనే వ్యక్తి వేలం పాటలో సాధించారు. అయితే అధిక రేట్లు కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అన్నం ఐదు రూపాయలకు పెట్టే ప్రభుత్వం ఇలాంటి వాటిపై నిఘా పెట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే అధిక ధరలతో అల్లాడుతున్న జనాలకు ఇది ఇబ్బందిగా మారింది. పిల్లల ఒత్తిడి ఒక వైపు అధిక ధరల కారణంగా ఇబ్బంది ఒకవైపు వేధిస్తున్నాయి. గతంలో మాజీ వైఎస్ఆర్సిపి శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పిల్లలకు తన సొంత నిధులతో ఉచితంగా వెళ్లే సౌకర్యం ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ హాయంలో ప్రొద్దుటూరు పట్టణంలో మొట్టమొదటిసారి వెలసిన ఎగ్జిబిషన్ ధరలను పెంచుతూ ఇప్పటికంటే గతమే మేలు అంటూ వ్యాఖ్యానాలు చేయడం గమనార్హం. తమను ఎవరూ ఏమీ చేయలేరని తమకు అధినాయకుల మద్దతు ఉందని నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు. అధికారులకు తమపై చర్యలు తీసుకునే దమ్ము లేదని,ఎవరికి ఫిర్యాదు చేసుకున్నా,పత్రికలు ఎంత మొత్తుకున్నా తమకు ఎలాంటి ఇబ్బందీ లేదు అని నిర్వాహకులు చెబుతున్నారు. ఓటు వేసి వంద రోజులు దాటింది అప్పుడే దందా ప్రారంభించారు అని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు. దీంతో నిర్వాహకులు చెబుతున్నట్లు అధికారులకు అధిక ధరలను అడ్డుకునే సత్తా లేదని చర్చలు సాగుతున్నాయి.

## విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న

# టపాకాయలు దుకాణాలు

**లైసెన్సులు ఉన్నవి ఎన్ని.. లేనివి ఎన్ని...?**

**ఫైర్ సేఫ్టీ పై తగు జాగ్రత్తలు ఏవి**





**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** పట్టణం లో విచ్చలవిడిగా రోజు రోజుకి పెరిగిపోతున్న టపాకాయల షాపులు. వీటిపై అధికారుల నిఘా ఏది? వీటికి లైసెన్స్ లు ఉన్నావా! లేవా! పేరుకు లైసెన్స్ లు ఉన్నవి రెండు, మూడు కానీ లైసెన్సులు లేకుండా యతేజంగా నడపేవి పదుల సంఖ్యలో ఉన్నవి. జనసంద్రంలో విచ్చలవిడిగా వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు అన్నట్టు నడిపిస్తున్నారు. అసలు ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు లేవు. దీనిపై మున్సిపాలిటీ అధికారులు ఫైర్ అధికారులు స్పందించి టపాకాయల వ్యాపారులు తగు జాగ్రత్తలు తీసుకోనే విధంగా సూచనలు ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరారు.

# ఉత్తరాఖండ్ -జ్యోతిర్మట్ శంకరాచార్య రాక



**జగ్గయ్యపేట అక్టోబర్ 10 సూర్యన్యూస్ :** గోవులను రక్షించాలని,వాటిని జాతీయ సంపదగా గుర్తించాలని, గోవులకు హాని చేసేవారిని శిక్షించాలని కోరుతూ ఉత్తరాఖండ్ -జ్యోతిర్మట్ జగద్గురు శంకరాచార్య శ్రీ అవి ముక్తేశ్వరానంద సరస్వతి స్వామి వారు తలపెట్టిన యాత్ర వివిధ రాష్ట్రాలను తాకుతూ గురువారం ఆంధ్రప్రదేశ్ లో జగ్గయ్యపేట వద్ద అడుగిడిన సందర్భంగా వేదమూర్తులు పిల్లలమర్రి నాగకృష్ణ శర్మ పూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే



శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) కూడా దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారు అనుగ్రహ భాషణం చేస్తూ గోవులు సుభిక్షం ఉంటేనే సనాతన ధర్మం నిలబడుతుందని, భక్తులందరూ గో రక్షణకు సమాయత్తమవ్వాలని ఆశీర్వదించారు.

## నిష్టాశక్తికి నిదర్శనం...

# దేవరగట్టు శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి సన్నిధానం

**బన్ని ఉత్సవాలు జరిగే మూడు గ్రామాలలో నిష్టతో దీక్షలు...మద్యం,మాంసాహారాలకు దూరం**

**దసరా బన్ని ఉత్సవాలకు వేదికగా దేవరగట్టు...ఈనెల 7వతేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం**

**హొళగుంద అక్టోబర్ 10 సూర్య న్యూస్:** దసరా సందర్భంగా నిర్వహించే దేవరగట్టు ఉత్సవాలు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. వేడుకల్లో పాల్గొనే ప్రజలు పరమనిష్టతో స్వామిని కొలుస్తారు. పక్షం రోజుల పాటు మద్యం, మాంసానికి దూరంగా ఉంటారు. ఉత్సవాలు ముగిసే వరకు ఆచారాన్ని తప్పకుండా పాటిస్తారు. హొళగుంద మండలం నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తులు విజయ దశమి రోజు 'బన్ని' ఉత్సవ బాధ్యతను తీసుకుంటారు. ప్రతి ఏటా దేవరగట్టులో వేడుకను విజయ వంతంగా జరుపుకుంటూ వస్తున్నారు. ఈ ఏడాది ఈ నెల 7వతేదీ నుంచి దసరా వేడుకలు జరగును న్నాయి. ఈ నెల 12న మాళమల్లేశ్వరస్వామి కల్యాణ జోత్సవాన్ని 'బన్ని' వేడుకను జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**చెప్పులు తొడగరు:-** దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వరస్వామి ఉత్సవాల్లో నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తులదే కీలక భూమిక అమవాస్య రోజు నుంచి వీరు దీక్షను మొదలు పెట్టి బన్ని ఉత్సవాలు ముగిసేంత వరకు నిష్టతో ఉంటారు. విగ్రహాలు తిరిగి నెరణికి గ్రామానికి చేరే వరకు కట్టుబాట్లను తప్పకుండా పాటిస్తారు. పక్షం రోజుల పాటు చెప్పులు తొడగకుండా, మద్యం సేవించకుండా, మాంసం ముట్టకుండా బ్రహ్మచర్యాన్ని పాటిస్తారు. దైవకార్యాన్నివిజయవంతంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉంటారు. బన్ని వేడుకలో అన్నదమ్ముల్లా కలిసి ఉంటామని పాలబాస తీసుకుంటారు. మనస్సు నిండా భక్తిభావం.. విజయదశమి నాడు అందరికీ దసరా పండుగ అయితే ఆ మూడు గ్రామస్తులకు మాత్రం ఉండదు. బన్ని ఉత్సవాలు ముగిసి విగ్రహాలు నెరణికి గ్రామానికి చేరే రోజు విజయానికి సూచికగా వారు పండుగ చేసుకుంటారు. మరుసటి రోజు కరి పండుగను జరుపుకుంటారు. ఈ కట్టుబాట్లను కులమత భేదాలు లేకుండా అన్ని వర్గాల వారు పాటిస్తారు.. ఉత్సవాలు ముగిసేంత వరకు ఒకరినొకరు కొట్టుకోరు. ఒకరినొకరు తిట్టుకోరు. మనస్సు నిండా భక్తి భావాన్ని నింపుకుని నిష్టతో, నిబద్ధతతో ఉంటారు. కట్టుబాట్లను పాటిస్తున్నందునే బన్ని(కర్రల సమరం) ఉత్సవం




విజయవంతంగా ముగుస్తోం దని ప్రజలు తెలిపారు. ఒక ప్రణాళికతో, క్రమపద్ధతిలో ఉత్సవాలను జరిపి విజయోత్సవాన్ని జరుపుకోవడంలో నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామాలకు చెల్లుతుంది. అయ్యప్ప, శివమాలలాగ కొందరు యువకులు మూడేళ్ళుగా మల్లయ్య మాల దీక్షను తీసుకుంటున్నారు. ఉత్సవమూర్తులు నెరణికి గ్రామానికి చేరిన తర్వాత దీక్షను విరమిస్తున్నారు.

**దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి ఆలయ చరిత్ర...** దేవరగట్టు అటవీ ప్రాంతంలో ఎత్తైన కొండ గుహలో పార్వతి దేవి, మల్లేశ్వరుడు స్వయంభువుగా వెలిచారని ఆలయ చరిత్ర చెబుతోంది. దేవరగట్టులో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఎత్తయిన కొండ గుహల్లో త్రేతాయుగంలో లోక కళ్యాణం కోసం మునులు తపస్సు చేసేవారని, ఆ మునుల తపస్సుకు మునికాసుర, మల్లసూర, అనే ఇద్దరురాక్షసులు మునులకు ఆటంకాలు కలిగిస్తూ తపస్సుకు భంగం కలిగించేవారు. ఇద్దరు రాక్షసుల ఆగడాలను భరించలేక ఋషులు పార్వతి పరమేశ్వరులను ఆశ్రయించగా,పార్వతి పరమేశ్వరుడు భూలోకం చేరుకుని కూర్మ అవతారంలో కొండ గుహలో స్వయంభువుగా వెలిసేందుకు సిద్ధమయ్యారు. అప్పుడు ఇద్దరు రాక్షసులు ఒక పక్షి మాంసాన్ని తపస్సు చేస్తున్న మహర్షి పైకి విసురుతారు. కోపంతో ఇద్దరు రాక్షసులపై పార్వతి పరమేశ్వరుడు యుద్ధం చేసి, ఇద్దరు రాక్షసులను చంపేశారు. మరణించే ముందు రాక్షసులు మేము చనిపోయిన దసరా వండగ రోజు నరబలి కావాలని పార్వతి పరమేశ్వరులను వేడుకోగా, శివపార్వతులు తిరస్కరించారు. రాక్షసుల కోరిక మేరకు నరబలి కాదు కాని దసరా పండగ రోజు దేవరగట్టు ప్రాంతంలో రక్తం చిందుతుందని భక్తుల నమ్మకం. పార్వతి పరమేశ్వరుడు మాళమ్మ మల్లేశ్వరస్వామి పేర్లతో స్వయంగా పార్వతి పరమేశ్వరుడు తమను చంపినట్లు ఇద్దరు రాక్షసులు తెలుసుకున్నారు. చనిపోయే ముందు మాళ మల్లేశ్వరస్వామికి మొక్కిన తమకు చావు రూపంలో విముక్తి కలిగిందని భావిస్తారు. ఇద్దరు రాక్షసులకు పార్వతి పరమేశ్వరుడు ఇచ్చిన మాటకు కట్టుబడి చనిపోయిన ప్రదేశంలో రాళ్లుగా మారతారు. ఆ ప్రాంతమే భక్తులు ఇప్పటికి పిలుచుకునే "రాక్షస గుండ్లు" ఆ రాక్షసుల గుండ్లకు ఇప్పటికి రక్తం ఇవ్వడం అనవాయితీగా మారింది. రాక్షసుల గుండ్లకు దసరా పండగ రోజు అర్ధరాత్రి నెరణికి గ్రామానికి చెందిన కంచర బీర వంశానికి చెందిన ఒకరు తన తొడ భాగం నుంచి 3చుక్కల రక్తం ఇవ్వడం జరుగుతుంది. ఆ తర్వాత తిరిగి బన్నీ జైత్రయాత్ర జరుగుతుంది. ఈ బన్నిజైత్ర యాత్రకు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుండి అశేషంగా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

సూర్య
శుక్రవారం 11 అక్టోబర్, 2024

## అగాపే ఆశ్రమంలో ఫౌండర్ తల్లి ప్రేమమ్మ
# వర్ధంతి సందర్భంగా అన్నదానం



**యాడికి అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు లో గల,రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఆశ్రమ ఫౌండర్ అయిన బత్తల ప్రసాద్ తల్లి ప్రేమమ్మ 6 వర్ధంతి నీ పురస్కరించుకొని ఆశ్రమంలోని వారికి అందరికీ మంచి విందు ఏర్పాటు చేయించారు. ఇందులో భాగంగా తన తల్లి జ్ఞాపకర్థ నిమిత్తమై కొన్ని మాటలను జ్ఞాపకం చేసుకొని ఆశ్రమ వాసులతో పంచుకోవడం జరిగింది.ఆ తర్వాత ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశ్రమంలోని వారందరికీ వారి కుటుంబంతో కలిసి అన్నదానం చేశారు .ఆయన భార్య ఏమి మా, కూతురు క్యాథలిన్ రోనీ, కొడుకు కెనిత్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కోట రాజా సతీమణి ఫర్జానా మృతి

### ఏపీఎంపీఏ జర్నలిస్టుల నివాళులు



**జగ్గయ్యపేట అక్టోబర్ 10 సూర్యన్యూస్** సీనియర్ జర్నలిస్ట్ కోట రాజా సతీమణి ఫర్జానా గత కొంత కాలంగా ఆనారోగ్యంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.రాజా స్వగ్రామం జగ్గయ్యపేట లోని ఇంటి వద్ద ఫర్జానా భౌతిక కాయానికి బుధవారం ఎపీఎంపీఏ జిల్లా కార్యదర్శి సూర్య ప్రకాష్, పీఆర్వో శ్రీను, జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, ఏపిఎంపిఎ నాయకులతో కలసి జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు ఘన నివాళులు అర్పించారు.జీవిత భాగస్వామిని కోల్పోయిన రాజాకు ధైర్యం చెప్పి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆ రెండు మద్యం షాపులకు తీవ్ర పోటీ..!


**జగ్గయ్యపేట ఆక్టోబర్10 సూర్యన్యూస్** నియోజక వర్గంలోని వత్సవాయి మండలంలో 2 మద్యం దుకాణాలకు అత్యధికంగా 217 దరఖాస్తులు (రూ 4.2 కోట్లు) వచ్చాయి. ఇది



రాష్ట్రంలోనే రికార్డుగా చెబుతున్నారు. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం బుధవారం రాత్రి వరకు 57,709 దరఖాస్తులొచ్చాయి. రూ. 2లక్షల నాన్ రిఫండబుల్ ఫీజుతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1154.18కోట్ల ఆదాయం సమకూరింది.మరో 2 రోజులు కూడా అవకాశం ఉండటంతో మరో 40 వేల దరఖాస్తులు రావొచ్చని అంచనా. రాష్ట్రంలో నూతన మద్యం దుకాణాలకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 4,420, ఏలూరు జిల్లాలో 3,843, విజయనగరం జిల్లాలో3,701 దరఖాస్తులు అందాయి.

## మన్యం జిల్లాలో రాజ్యమేలుతున్న
# నకిలీ వస్తువులు

**పార్వతీపురం అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** పార్వతీపురం మన్యం జిలాల్లో అనేక చోట్ల నకిలీ వస్తువులు, నాసిరకం వస్తువులు రాజ్యమేలుతున్నాయి.ఆయా వ్యాపారస్తులు




అమాయక ప్రజలకు తమ మాయ మాటలతో నమ్మించి నాసిరకం వస్తువులను అంటగడుతున్నారు. ఇలాంటి దుకాణాలు పై జిల్లా తూనికల కొలతల శాఖఅధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్న అక్రమ వ్యాపారస్తుల్లో భయం కనిపించడం లేదు.ఈ నేపథ్యంలో సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ప్రతినిధి తూనికల కొలతల శాఖ పార్వతీపురం మన్యం జిల్లా సి.ఐ రత్నరాజును కలిశారు. ఇటీవలె నాసిరకం వస్తువులపై వస్తున్న ఫిర్యాదులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సి .ఐ రత్నరాజు మాట్లాడుతూ ఇటీవలే పార్వతీపురం పట్టణంలోని బాలాజీ డిపార్ట్ మెంట్ కొన్ని రకాల నకిలీ వస్తువులను అమ్ముతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో తనికీలు చేయగా పలు వస్తువులను సీజ్ చేశానని, అలాగే కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చామని తెలిపారు. అలాగే కె.కె.ఎమ్ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో సరైన వివరాలు లేని టీవీని స్వాధీనం చేసుకొని నోటీసులు ఇచ్చామని తెలిపారు.నిజానికి వినియోగదారుడు కొన్న వస్తువుపై ధర,తయారీ తారీకు ,సంత్సరం, సంస్థ వివరాలుపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఎవరైనా సరైన వివరాలు లేని వస్తవులు అమ్ముతుంటే 9441962429 అనే చరవాణి నెంబర్ కు లేదా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చని తెలిపారు.వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో...
# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**యాడికి అక్టోబర్ 10 సూర్య న్యూస్** బిజెపి మండల అధ్యక్షుడు చింత చౌడయ్య ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా




గురువారం అనంతపురం జిల్లా ఇంచార్జ్ లక్ష్మీనారాయణ రెడ్డి యాడికి మండలానికి విచ్చేయడం జరిగినది. సభ్యత్వాలు ఏ విధంగా చేయాలి, బిజెపిని ఏ విధంగా ముందుకు తీసుకొని వెళ్ళాలి అని సూచనలు ఇస్తూ నరేంద్ర మోడీ గురించి, పలు కేంద్ర పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ పొట్టే గంగాధర్ కిసాన్ మోక్ష అధ్యక్షుడు తిరంపురం జగదీష్, ఉపాధ్యక్షులు జయరాముడు, రాజశేఖర్, సురేష్, ఆచారి ముఖ్య అతిథులుగ తిరంపురం లక్ష్మయ్య మరియు స్వామి కార్యదర్శులు ఆంజనేయులు, పల్లా నర్సింహ, శంకర్, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండలమ్మ అమ్మవారి ఊరేగింపు మహోత్సవము
# దుర్గాదేవిగా కొండలమ్మ అమ్మవారు

### రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తాం : ఎమ్మెల్యే

### ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

**పెడన అక్టోబర్ 10 సూర్య న్యూస్:** కొలిచే వారికి కొండంత అండ శ్రీ కొండలమ్మ అమ్మవారు. శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 8వ రోజు దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా అమ్మవారి ని అలంకరించారు. భక్తులు వేల సంఖ్యలో దర్శించుకుని అమ్మవారిని కొనియాడారు . అమ్మవారి ఊరేగింపు మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వర రావు, ఆలయ ఈవో ఏ కొండలరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అమ్మవారిని రథంపై ఊరేగిస్తూ, రధాన్ని రావి వెంకటేశ్వరరావు నడపగా, ప్రక్కనే ఎమ్మెల్యే రాము కూర్చున్నారు. కొంత దూరం ఊరేగింపులో పాల్గొన్న తర్వాత అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ రానున్న రోజుల్లో అమ్మవారి దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో అమ్మవారికున్న విశిష్టత, భక్తుల పట్ల కొంగుబంగారంగా రాజులుతున్న అమ్మవారికి మరింత అభివృద్ధి పనులు చేపించేందుకు ప్రభుత్వం నుంచి ముందుంటామని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే





రావి మాట్లాడుతూ అమ్మవారి దేవాలయం లో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అమ్మవారిని డప్పు వాయిద్యాలతో, బ్రాండ్ మేదములతో, తీన్మార్ డప్పులతో, కోలాటం, కాళికా నృత్య ప్రదర్శనలు,గరగ నృత్యం, కేరళ వాయిద్యములు, తో అమ్మవారు ఊరేగింపు అత్యంత వైభవోవేదంగాకొనసాగింది. అమ్మవారి ఊరేగింపు మహోత్సవము ఆలయం వద్ద నుండి వేమవరం వడ్లమన్నాడు పద్మాల పాలెం కౌతరం గ్రామాలలో శ్రీ అమ్మవారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి ఊరేగింపు మహోత్సవ రథం కదలిరావడంతో భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు చలువ బిందులు నీళ్లతో టెంకాయలు సాంబ్రానులతో వారి వారి ఇండ్ల ముందు రోడ్లు వెంబడి బార్లు తీరారు. తమ శక్తి కొలది అమ్మవారికి కానుకలు సమర్పించుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. గ్రామాల వీధుల్లో తిరిగిన అమ్మవారు సాయంత్రానికి దేవాలయానికి చేరుకున్నారు.

## ఆర్టీసీ హైవే బస్టాండ్‌ను...
# ఉపయోగంలోకి తెస్తాం

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య


**జగ్గయ్యపేట అక్టోబర్ 10 సూర్యన్యూస్** నిరుపయోగంగా పడి ఉన్న ఆర్టీసీ బస్టాండును ఉపయోగంలోకి తెస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



అన్నారు.గురువారం జగ్గయ్యపేట పట్టణం హైవే వద్ద గల హైవే ఆర్టీసీ బస్టాండును స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం లో సుమారు కోటి రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన హైవే బస్టాండ్ నిరుపయోగంగా పడి ఉందని, ఆకతాయిలు కు అడ్డాగా మారిందని,ఇక్కడే కూర్చుని మద్యం సేవిస్తున్నట్లుగా మాకు సమాచారం అందిందని, కోటి రూపాయల ప్రత్యేక నిధులు మరియు 20 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసినప్పటికీ, జగ్గయ్యపేట పట్టణ ప్రజలు హైవే పైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని,ఇంత డబ్బు ఖర్చుపెట్టినా ప్రజలకు ఉపయోగపడట్లేదని బాధ తనను కలిచి వేస్తుందని అన్నారు.అతి త్వరలోనే ఈ హైవే బస్టాండ్ ను ఉపయోగపడేలా ,హైదరాబాద్ బస్సులు ఆగేలా,ఆర్టీసీ చైర్మన్ కు,ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం ద్వారా తెలియజేస్తామని అన్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు హైవే బస్టాండ్ ప్రజలకు ఉపయోగపడేలా, బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని తాతయ్య అన్నారు.అలాగే అతి త్వరలో విజయవాడ టు హైదరాబాద్ రోడ్డు మార్గంలో అన్ని రకాల ఎలక్ట్రికల్ వెహికల్స్ ఆగేలా ఈ హైవే బస్టాండ్ వద్ద ఎలక్ట్రికల్ చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కూడా తాతయ్య తెలిపారు.

## రతన్ టాటా కి నివాళులు అర్పించిన తాళ్ళపూడి
# యువగళం నాయకులు

**తాళ్ళపూడి అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు,




ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయం టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరు మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటా జీ నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటా కి మరణం లేదు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారు నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారు రతన్ టాటా యొక్క నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు అర్పిస్తున్నాను అని తెలియజేసిన టీడీపీ యువ గళం కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తదితరులు.


## శ్రీ మావుళ్ళమ్మ ఆలయంలో దాతలసహకారంతో
# అభివృద్ధి పనులు



**తాళ్ళపూడి అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని లక్కిలంక గ్రామంలో గ్రామ దేవతగా కొలువుదీరిన శ్రీ మావుళ్ళమ్మ తల్లి ఆలయంలో దాతల సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నాయని కమిటీ వారు తెలిపారు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దాతలు కానూరి శ్రీనివాస్ దంపతులు మరియు ముళ్ళ నాగరాజు చిట్టెమ్మ వంశస్థులు సుమారు 40 వేల రూపాయల విలువగల ఐరన్ షెడ్ ను ఆలయంలో వేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ వారు మాట్లాడుతూ మా గ్రామ దేవత మావుళ్ళమ్మ కోరిన కోరికలు నెరవేర్చే తల్లి అని అలా కోరికలు నెరవేరిన వారు మరియు మొక్కుకున్నవారు. అమ్మవారికి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు అంతేకాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా తన భక్తుల ద్వారా అనేక కార్యక్రమాలు ఆ మహాతల్లి చేయించుకుంటుందని త్వరలో అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి దాతలు,గ్రామస్థుల సహకారంతో గుడి నిర్మాణము మరియు కలశ స్థాపన జరుగుతుందని తెలిపారు ఆ మహా దేవి ఆశీస్సులతో గుడి అభివృద్ధికి సహకారాలు అందిస్తున్న గ్రామస్తులు దాతలు వారి కుటుంబాలు వారు వంశాలు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటున్నామని కమిటీ వారు తెలిపారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొనకళ్ళ

**విజయవాడ అక్టోబర్ 10 సూర్య న్యూస్** శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు




దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు మహామండపం వద్ద వేద ఆశీర్వచనం అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సూచనల మేరకు శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. సామాన్య భక్తుల సైతం దర్శనం సాఫీగా నిర్వహించుకోగలుగుతున్నారంటే అన్ని శాఖల సమన్వయ సమిష్టికృషి కారణమని ఆయన అన్నారు. అమ్మవారి ఆశీర్వచనం వలన తాను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి దక్కిందని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ఆర్టీసీ రథచక్రాలు వంటిదని, అమ్మవారి దయతో ఆర్టీసీ లాభాలతో సురక్షితంగా నడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటుగా పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి విజయవాడ బిజెపి నగర అధ్యక్షులు అడ్డూరు శ్రీరామ్ భోగవల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# టక్కు లీడర్ కు వడ్డీనే కిక్..?

### అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయట..?

**పామిడి అక్టోబర్ 10 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలు కలిసికట్టుగా పనిచేసే గుంతకల్ నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం గెలిపిస్తే దీన్ని ఆసరాగా చూసుకొని కొంతమంది తెలుగుదేశం పార్టీ అడ్డం పెట్టుకునిఅధిక వడ్డీలు వసూలు చేస్తూ ఏకంగా ఓ టక్కు లీడర్ నాకే అధికార పార్టీ అండదండలు ఉన్నాయి.ఎవరేమి చేసిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎవరు ఏమీ చేయలేరనే విధంగా చెప్పడం పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయం దగ్గర టక్కులీడర్ దగ్గర వడ్డీ కి డబ్బులు తీసుకుంటే వారిని ఎవరు ఏమి అనకుండా నేనే చూసుకుంటానా నిచెబుతాడు ఎవరైనా ఎదురు తిరిగి ఎందుకు మీకు అధిక వడ్డీ కట్టాలని ప్రశ్నిస్తే తోపుడు బండ్లు కూడా ఖాళీ చేయించడానికి నేను ఎక్కడికైనా వెళ్తానని కు



లీడర్ ఓ మహిళకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాడని బలమైన ఆరోపణలు ఉన్నాయి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏమో అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు కానీ పామిడి పట్టణంలో మాత్రం ముఖ్యమంత్రి మాటలు కూడా బేకాతర చేస్తూవడ్డీ వసూలు చేస్తున్న వారిపై ఎవరు ఏమీ అనకుండా అమాయకులను పట్టుకుని భయపడిస్తున్నారని ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితిలో చెబితే డబ్బులు ఇవ్వాల్సిన వారు ఇబ్బందులు గురి అవుతారు చెప్పకపోతే కుటుంబంలో పరువు పోతోందని కొంతమంది ఆత్మ హత్య చేసుకున్న సంఘటనలు వందల్లో ఉన్నాయి ఇప్పటికైనా వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### గోవిందమ్మకు మద్దతుగా....
## పదవ రోజు కొనసాగుతున్న దీక్ష

**హాలహర్వి అక్టోబర్ 10 సూర్య న్యూస్** గోవిందమ్మకు పూర్తిగా న్యాయం చేయాలంటూ పదవరోజు ప్రజా సంఘ నాయకులు నిరసన దీక్షలో మంచాల లక్ష్మీనారాయణ,



రామతీర్థం అమరేష్,గడ్డం నాగేంద్ర, సి.రంగయ్య, మాల నరసన్న, ఆరెకంటి నాగరాజు, సుమాల చార్లెస్, అనీఫ్, చిన్ని ప్రసాద్,నేపాల్, చిన్నతుంబలం ఈరన్న, గుడికల్లు స్వామిదాసు, వగారూర్ తిమ్మాపురం చిక్కం శరత్, పెద్దకడబూరు ఆర్లప్ప, ముక్కరన్న, పోనకలదిన్నె మునెప్ప, గుడికల్ యోబు,మంత్రాలయం సుజ్ఞానంలి వివిధ గ్రామాల దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ మానవ సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన పెద్దకడబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో జరగడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలని వారన్నారు,తక్షణమే గోవిందమ్మ డిమాండ్ చేసినట్లుగా అసలైన నిందితులను ఎఫ్ఐఆర్ యాడ్ చేసి, బిఎన్ఎస్ 109,354 (బి),ఎస్సీ ఎస్టీ పిఓఎ 3(2)(%ఒ%) సెక్షన్లు యాడ్ చేసి నిందితులను రిమాండ్ కు తరలించాలని అన్నారు.వెయ్యి మందితో సంఘీభావ నిరసన ర్యాలీ ఎస్పీ ఆదేశాలు మేరకు 16వ తేదీ తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.16వ తేదీ కలెక్టర్, ఎస్పీ కల్లుకుంట గ్రామాన్ని సందర్శిస్తారని మాతో హామీ ఇచ్చారని తెలిపారు, అనంతరం కల్లుకుంట గ్రామంలో రాజ్యాంగ హక్కులపై రెండు వేల మందితో సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈరోజు సాయంత్రం లోగా ఆర్బ్రేషన్ కాపి మా చేతికి ఇవ్వని పక్షంలో తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందమ్మకు మద్దతుగా బీఎస్పీ నాయకులు జాలవడి నరసన్న,చిన్న మహదేవ,ఏనుగు బాల చంద్ర, కదిరికోట రాజేష్ లు దీక్షలో కూర్చున్నారు.వీరికి అనేక గ్రామాల ఎస్సీ ప్రజలు మద్దతు తెలిపారు.

### మానవుని సహజలక్షణమైన ఉత్సుకతను పెంపొందించడమే
## జనవిజ్ఞాన వేదిక లక్ష్యం

**జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 10 సూర్య న్యూస్** మానవుని సహజలక్షణమైన ఉత్సుకతను పెంపొందించడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం అని జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్



గేయానంద్ పేర్కొన్నారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 10, 11, 12 తేదీలలో రాష్ట్ర స్థాయి యూత్ మీట్ స్థానిక జెవివి కార్యాలయం నందు ప్రారంభమైనది. ఈ కార్యక్రమము జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ చే పతాకావిష్కరణతో ప్రారంభించారు.డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ సమాజము, కుటుంబము, పాఠశాలలు నేడు విద్యార్థులలోని ఆ ఉత్సుకతను నాశనం చేస్తున్నాయి. దానిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక యువతలో పనిచేస్తుంది అని తెలియజేశారు. ప్రజలు భ్రమల్లో కాకుండా భౌతికమైన వాస్తవాలతో బతకాలని అన్నారు. ప్రస్తుత కార్పొరేట్ సమాజంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, దీనికి పరిష్కారం కనుగొనడంలో యువత ముందుకు రావాలని అన్నారు. జీవపరిణామక్రమంలోని ముఖ్య అంశాలను వివరించారు. జెవివి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ సామాజికంగా మద్యపానం వల్ల నష్టాలు జరుగుతున్నాయని, వాటిని ప్రజల్లోకి ప్రచారం చేయాలని అన్నారు. స్నేహితుల ద్వారా అలవాటైన మద్యం బానిసలుగా మారుతున్నారని అన్నారు. తాగడం వల్ల కుటుంబం పరంగా నష్టం కలుగుతుందని అన్నారు. తాగినప్పుడు విచక్షణ కోల్పోతారు. లివర్ పాడు అవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమాజం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు తవ్వా సురేష్, జిలానీ భాష, వర్మ, రాజశేఖర్, శోభన్,మహేష్, శ్రీరామారావు, జిల్లా నాయకులు నర్సారెడ్డి, మురళీ గుప్త, సుబ్బయ్య, రాజేష్, మహిత, ఆశ్రిత్, బాలాజీ, తేజ, అక్షయ, భరత్, ధనుంజయ్, శర్వాణి, శీను, శశికళ, శ్రీకాంత్, తోషిఫ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

### భ్రూణ హత్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ
## ప్రోత్సహించవద్దు..!

**పి ఎన్ డిటి చట్టం పై అవగాహన కార్యమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ పిలుపు**


**గుంతకల్లు అక్టోబరు 10 సూర్య న్యూస్ :** భ్రూణ హత్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం



గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీ ఓ ఏబీవీఎస్ బి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో పీ ఎన్ డిటి చట్టం పై సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అప్రొయేట్ అథారి టీ, అడ్వయిజరీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రీ కాన్సెప్షన్, ప్రీ నేటల్ డయాగ్నొస్టిక్ చట్టం,1994 అనేది భ్రూణహత్యలు ఆపడానికి, భారత దేశం లో క్షీణిస్తున్న లింగ నిష్పత్తినిఅరికట్టడానికి రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం అని పేర్కొన్నారు. ఈ చట్టం ప్రీ నేటల్ లింగ నిర్ధారణను నిషేదించిందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన వారిపై, అట్టి పరీక్షలు జరపమని ప్రోత్సహించే దంపతులపై, వెల్లడి చేసే పరీక్ష కేంద్రాల పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. భేటీ బచావో భేటీ పడావో నినాదాన్ని ప్రోత్సహించాలని కోరారు. డివిజన్ స్థాయిలో ఆర్ఎంపీలు, పీఎంపీలతో సమావేశాలు నిర్వహించి పి సి, పి ఎన్ డి టి చట్టం పై అవగాహన కల్పించాలని కోరారు. అనంతపురం జిల్లాలో లింగ నిష్పత్తి చాలా తక్కువ గా ఉందని, పిసి పి ఎన్ డి టి యాక్ట్, ఎం టి పి యాక్ట్ ను బలోపేతం చేసి లింగ నిష్పత్తి అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, పి సి, పి ఎన్ డి టి నోడల్ అధికారి డాక్టర్ యుగంధర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ రామాంజనేయులు, రే డియోలజిస్ట్ డాక్టర్ మమత,పోలీసు శాఖ నుండి సీఐ ఏసీ శ్రీనివాసులు, వైద్యాధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, ఆరోగ్య విద్యా బోధకులు జె.శాంతనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవి అమ్మవారు





**యాడికి అక్టోబర్ 10 సూర్య న్యూస్** శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దసరా శరన్న వరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు మహిషాసుర మర్దిని అలంకారంతో అమ్మవారిని అలంకరించారు అలాగే చండీ హెూమం నిర్వహించారు 8 సంవత్సరాలలోపు చిన్నారులకు30 ( కన్యకా పూజ )సుహాసిని నిర్వహించారు గుమ్మడికాయ మట్టితో మహిషాసుర దున్నపోతు బొమ్మను చేసి మైలారితో సంహరించడం జరిగింది వందలాది మందిని భక్తులు పాల్గొన్నారు అందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# అంతన్నారు...ఇంతన్నారు..!

**కొండ జోలికొస్తే ఊరుకొనేదే లేదన్నారు..!**

**పార్వతీపురం అక్టోబర్ 10 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కె. ములగ పంచాయితి పరిధిలోని బడి దేవర కొండ



త్వరలోనే కనుమరుగవ్వబోతుంది.కొండ చుట్టూ ఉన్న పచ్చని చెట్లు, వనాలు, సుందరమైన అటవీ ప్రాంతలు నాసనమవ్వబోతున్నాయి.అందుకు తగ్గ ఏర్పాట్లును మైనింగ్ యాజమాన్యం చేసేస్తోంది. ఎవరికి ఇవ్వాల్సిన ప్యాకేజీలు వారికి అందిపోయావని, అందుకే కొండను తవ్వే పనులను శాస్వతంగా ఆపేందుకు సాహసించ లేకపోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకు పరిస్థితులు అవుననే చెబుతున్నాయి. జేసీబీ లతో కొండను తవ్వేస్తున్న దృశ్యాలు ప్రత్యక్షంగా కనబడుతున్నాయి.నిజానికి బడిదేవర కొండ గిరిజన ప్రజలకు పెద్ద అండ. కొండపై ఉన్న అటవీ ఫలంసాయం మీద గిరిజనులు జీవనోపాది పొందు తుంటారు. అలాగే కొండ మీద వెలిసిన బడిదేవరమ్మ గ్రామ దేవతను చుట్టు వైపుల ప్రజలు, రైతులు కొలుస్తూ



పూజలు చేస్తుంటారు.తల్లి మహిమతో వర్షాలు సకాలంలో పడుతుంటాయి. ఫలితంగా చెరువులు నిండు కుండల్లా మారి వేలాది ఎకరాలు సాగుచేసేందుకు రైతులుకు ఉపయోగ పడుతున్నాయి. ఇంతటి విశిష్టమైన కొండను అనుమతులు పేరుతో ఇటీవలే తవ్వేస్తున్నారు. మొదట ఫారెస్ట్ రిజర్వ్ లో ఈ కొండ.. నేడు రెవెన్యు పరిధిలోనికి వచ్చిందో అధికారులే చెప్పాలి.ఇక సీన్ కట్ చేస్తే బడి దేవర కొండ జోలికొస్తే ఊరుకొనేదే లేదని, ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఒకరు.. కొండ జోలికొస్తే బడిత పూజ తప్పదని హెచ్చరించారు. అయినప్పటికీ మైనింగ్ యాజమాన్యం తమ పనులును నెమ్మదిగా చేసుకుంటూ పోతుంది.దీన్ని బట్టి ఉద్యమాలు ఏ స్థాయిలో నడుస్తున్నాయో ప్రజలకు అవగతమవుతుందని కొందరు చేస్తున్న కొన్ని ఉద్యమాలు ఊరగాయ లాగా



ఊరించడానికే తప్ప పెక్కు ప్రజల అభిష్టాన్ని నెరవేర్చలేక పోతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి.మరో వైపు గిరిజనులు, రైతుల జీవన విధానం, ప్రజల నమ్మకాలతో ముడిపడి ఉన్న ఈ కొండను తవ్విస్తుంటే కొన్ని ఛానళ్లు, పత్రికలు మౌనం కనబరుస్తుతన్నాయని, ఈ మౌనం వెనుక కారణాలు తెలియనవి కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు.బడి దేవర కొండ సమస్య కొన్ని సంఘాలకు పెద్ద మొత్తంలో డబ్బు సంచులు అందించాయని తీవ్ర చర్చ నడుస్తుంది.ఏది ఏమైనా ఉద్యమాలకు కాలం చెల్లిందని అనేక సందర్భాలలో ఋజువవుతున్నాయని పెక్కు ప్రజల అభిప్రాయం.

### సరస్వతీ దేవి అలంకారం లో గ్రామ దేవత



**మంత్రాలయం 10 అక్టోబర్ సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న గ్రామ దేవత మంచాలమ్మ ను సరస్వతీ దేవి అలంకారం లో గురువారం రోజు దర్శనమిచ్చారు.దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా 8వ రోజు గ్రామ దేవత మంచాలమ్మ కు వేద మంత్రాలు పటిస్తు నది జలాల తో అభిషేకం నిర్వహించి కుంకుమ అర్చన, తులసి అర్చన నిర్వహించారు. గ్రామ దేవత మంచాలమ్మ ను , వివిధ రకాల పుష్పాలతో తో సుందరంగా అలంకరించి మంగళారతి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ముందుగా మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి కిమొక్కులు చెల్లించుకున్నారు.

### సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కై
## ప్రభుత్వం చొరవపాలి

**:సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**దేవనకొండ అక్టోబర్ 10సూర్య న్యూస్** జిల్లాలో నిరాదరణ కు గురైన సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని



సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఆ పార్టీ జిల్లా నాయకులు బి. వీరశేఖర్ పేర్కొన్నారు. గురువారం నాడు మండలములోని తెర్నేకల్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ కే.పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు అంతకుముందు పార్టీ కార్యాలయం దగ్గర ఉన్న అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ కామ్రేడ్ శ్రీనివాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువుకు నిలయమైన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని గత ప్రభుత్వం లో నిరాదరణ గురైన సాగునీటి ప్రాజెక్టులు సత్వర పూర్తికై కృషి చేయాలని వారు కోరారు హంద్రీనీవా మొదటి దశ పూర్తి .విస్తరణ పనులు అదేవిధంగా గురు రాఘవేంద్ర ,వేదవతి, గుండ్రేవుల ,తుంగభద్ర పై సమాంతర కుడి కాలువ వంటి సాగునీటి ప్రాజెక్టులపై పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు రైతుల శ్రేయస్సు ప్రజా శ్రేయస్సు అని వారికి మౌలిక సదుపాయాల సమకూర్చడంలో ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.ఈ శాఖ మహాసభల్లో తేర్నకల్ గ్రామ కార్యదర్శిగా మహబూబ్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బజారి ,కె.పి రాముడు లక్ష్మిరెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,రవి లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో ప్రైవేట్ ఆస్పత్రుల
## దోపిడిని అరికట్టండి

**అనుమతులు లేని ల్యాబ్ లు, మెడికల్ షాపులను సీజ్ చేయాలి**

**సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి వినతి పత్రం అందచేత**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 10సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని అరికట్టాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కి వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులకు ఏదైనా ఆరోగ్యం బాగాలేదని వెళితే అతని ఇల్లు గుళ్ళ



అయ్యే పరిస్థితి అని అన్నారు.పేదవాడి అనారోగ్య పరిస్థితులను క్యాచ్ చేసుకునేందుకు పట్టణంలో పుట్టగొడుగులా ఆసుపత్రులు వెలుస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతులు లేని రోగనిర్ధారణ కేంద్రాలు ల్యాబ్ లు ఎన్నో నడుస్తున్నాయి. ఫార్మసిస్టులు లేకుండానే హాస్పిటల్ అనుబంధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వైద్యానికి సంబంధించిన ధరల వినియోగ పట్టికను ఆసుపత్రి ఆవరణలో డిస్ప్లేలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఎంఐఎం నల్గొండ జిల్లా కార్యదర్శి ఫరూక్, బి.ఎం.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య,అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్ శంకర,పోతుగంటి సంజీవ్,శరత్ కుమార్,మంద శేఖర్,ఎస్కే కాసిం తదితరులు పాల్గొన్నారు.

### దుర్గాదేవి అలంకారంలో దర్శినమించిన దుర్గమ్మ తల్లి

**మణుగూరు అక్టోబరు 10 సూర్య న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మతల్లి గురువారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమించారు. అమ్మ వారికి ఆలయ అర్చకులు బాలాజీ శర్మ కుంకుమార్చన, వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు



నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన యాగశాల మంటపంలో భవాని మాల ధరించిన మాలదారులతో ప్రత్యేకంగా కలశపూజలు, చండీహెూమములతో పాటు శ్రీచక్రార్చనలను భక్తి శ్రద్ధలతో జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. శుక్రవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని అర్చకులు బాలాజీ శర్మ కోరారు.

### బిజ్జ వెంకటేశ్వర్లకు ఇల్లందు...
# వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఉత్తర్వులు

**వైస్ చైర్మన్ ను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**మహబూబాబాద్ అక్టోబర్ 10 సూర్య న్యూస్:** బయ్యారం మండలం మొట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన బిజ్జా వెంకటేశ్వర్లను ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ,చైర్మన్ గా బాణోత్ రాంబాబు ఎన్నికైనట్లు వారికి ఉత్తర్వులను ఎమ్మెల్యే చేతుల మీదుగా గురువారం అందచేసినట్లు బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ గా ఉత్తర్వులు అందుకున్న వ్యక్తులు ఇల్లందు మార్కెట్ కమిటి లో మా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా



కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,నాయకులు సంపత్,చంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,బరిగెల ఉపేందర్, వెంకటపతి, శ్రీను,బాబా,నరసయ్య, శ్రీనివాస్, రఘుపతి,



సైదులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### బోగోలు పశువైద్య కేంద్రంలో

# వెంటనే వైద్యున్ని నియమించండి

**బోగోలు అక్టోబర్ 10 సూర్య న్యూస్** బోగోలు పశువైద్య కేంద్రం లో గత ఆరు నెలలుగా వైద్యుడు లేక పశుపోషకులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు అని బోగోలు మండలం



వైఎస్ఆర్సిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు అన్నారు. ఈ కేంద్రం పరిధిలోకి వచ్చు బోగోలు విశ్వనాథరావుపేట, నాగులవరం, జక్కపల్లి గూడూరు, ఏపీ కండ్రిక, ఎస్జీవి కండ్రిక తదితర గ్రామపంచాయతీలో సుమారుగా రెండువేల కు పైబడి మూగజీవాలు ఉన్నప్పటికీ వైద్య సదుపాయాలు అందించుటకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అనేక పాడి పశువులు అదేవిధంగా మూగజీవాలు రకరకాల వ్యాధులతో బాధపడుతూ మృత్యువాత పడటం జరుగుతుంది తెలిపారు.ముఖ్యంగా పాడి పరిశ్రమ మీద ఆధారపడినటువంటి రైతులు పాడి పశువులు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది చెప్పారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బోగోలు పశువైద్య కేంద్రంలో పశు వైద్యుని నియమించి రైతులను అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

### ఎంపీజే సంస్థ తరపున...

# మునిసిపల్ కమిషనర్‌కు వినతి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 10 సూర్య న్యూస్** ఎంపీజే సంస్థ తరపున సభ్యులు పట్టణానికి కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ని మర్యాదపూర్వకంగా కలసి శు



భాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి ఎంపీజే సంస్థ తరపున వినతి పత్రము ఇచ్చారు. పట్టణములో ఆవులు ఆకలికి తట్టుకోలేక ప్లాస్టిక్, వ్యర్థపదార్థాలను తిని అనారోగ్యానికి గురవుతున్నాయి. పట్టణ సముదాయాల్లో రాత్రివేళలో పడుకుని వాహనదారులకు ఆటంకం కలిగిస్తున్నాయి. వాహనాలను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు కావున కమిషనర్ చర్యలు తీసుకొని ఆవుల యజమానులను పిలిపించి వారికి అప్పజెప్పడం లేదా గోశాలలకు తరలించవలసిందిగా కోరారు. పట్టణ ప్రజలకు ఆవులకు ప్రమాదాలు జరగకుండా కాపాడవలసినదిగా తెలిపారు .ఈ కార్య క్రమంలో స్థానిక పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, వైస్ ప్రెసిడెంట్ నజీర్ బాషా, సెక్రటరీ రఫిక్,మీడియా సెక్రటరీ అసలం, కార్యకర్త అల్లబకష్, తదితరులు పాల్గొన్నారు.

### డయల్ యువర్ డియం లో

# పలు సమస్యలు పరిష్కారం

**కావలి అక్టోబర్ 10 సూర్య న్యూస్** ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపోలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ డియం కార్యక్రమంలో ప్రయాణికులు దృష్టికి



తీసుకువచ్చిన పలు సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 16 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు, అభ్యర్థనలు తెలిపారు. వారి కోరికపై అల్లూరు గ్రామంలో బస్సు రాకపోకల సమయాల బోర్డు ఏర్పాటుకు, కొమ్మి హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా కొండాపురం బస్సు సమయం మార్చడం, వేములపాడు బస్సు కృష్ణాపాడు గ్రామంలోకి పొడిగించడం తదితర విషయాలపై వెంటనే చర్యలు తీసుకున్నారు. పామూరు, చాకలికొండ గ్రామాలకు సర్వీసులు డిపోకు క్రొత్త బస్సులు రాగానే ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తామని డియం తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు కర్నూలులో చదువుతున్న తమ పిల్లలకు అనుకూలంగా కావలి నుండి కర్నూలుకు బస్సు సర్వీసు ఏర్పాటుకు విజ్ఞప్తి చేయగా, గత అనుభవాల దృష్ట్యా, సరైన ఆదరణ లేనందున బస్సు పెట్టలేమని వివరించారు. మొత్తం మీద ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ సమస్యలు, అవసరాలు తెలిపి, కార్యక్రమం విజయవంతం చేసిన ప్రయాణికులు, విద్యార్థులకు డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ధన్యవాదములు తెలిపారు.

### భవానీ మాలధారులకు భోజన ఏర్పాట్లు చేసిన జనసేన

**దేవరపల్లి అక్టోబర్ 10 సూర్య న్యూస్** మాలధారణ స్వీకరించి నియమ నిష్ఠలతో పూజలు గావించి అమ్మవారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి కాలి నడకన బెజవాడ



కనకదుర్గమ్మ దర్శనార్థం వెళ్తున్న భక్తులకు వేయి మందికి భోజనవసతిని యర్నగూడెం గ్రామ జనసేన పార్టీ ఆద్వర్యంలో గురువారం ద్వారకా రెస్టారెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసి భోజనం అందించారు. కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు కాట్నం గణేష్, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లిన విజయభాస్కర్, కృష్ణంపాలెం సర్పంచ్ నాయుడు, దుర్గాప్రసాద్, త్యాజంపూడి ఎంపీటీసీ కాళ్ళ వెంకటరత్నం విచ్చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వర్ధినీడి నరేంద్ర, సమన్వయ కమిటీ సభ్యులు బళ్ల రాము, కరివేదల నాగార్జున నూకల కరుణాకరన్, నరహరిశెట్టి, మధుసూదన్, కోదూరి బద్రి, బళ్ల రవికుమార్, పుట్టా సత్తిబాబు, పుట్టా వీరాస్వామి, అయ్యప్ప కే సత్యనారాయణ యు భాస్కర్ తదితరులు బాధ్యతలు చేపట్టారు.

### చౌడేశ్వరీ విరుపాక్షేశ్వర గుడిలో మహాచండి యాగం

**హిందూపురం అక్టోబర్ 10సూర్య న్యూస్** పట్టణంలోని కంసలిపేట లో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారి గుడిలో విరుపాక్షేశ్వర స్వామిని చౌడేశ్వరీ మాతను ప్రత్యేక అలంకరణతో భక్తులు పూజించారు. వేదంపండితుల మంత్రో చ్చారనతో వేదమంత్రములు పటించి



మహాచండియాగం జరిపించారు దేవాంగం సంఘం సభ్యులు పూర్ణ హారతి సమర్పించారు. ఈ కార్యక్రమం ఎంతో కమణీయం భక్తి ముక్తికి అధ్యాత్మిక చింతనకు భారతీయ సనాతన ధర్మాలు సంస్కృతి సంప్రదాయాలు మనుషులను అధ్యాత్మికం వైపు మళ్లీస్తాయి ప్రతీక మహామంగళహారతి తీర్థ ప్రసాదములు వాటితోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు సోమశేఖర్, కార్యదర్శి నంజుండప్ప కోశాధికారి రాజశేఖర్, మునిరంగప్ప, వెంకా స్వామి, దేవాంగ రిటైర్డ్ సిరికల్చర్, ఆఫీసర్ శంకరప్ప, ప్రధాన అర్చకులు నవీన్ శర్మ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

### మొహమ్మద్ ప్రవక్త పై విద్వేష వాఖ్యలు చేసిన మతవిద్వేషి నరసింగానందపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

### టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** హిందూపురం పట్టణంలో డిప్యూటీ సూపరిండెంట్ వారి కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత న మొహమ్మద్ ప్రవక్త పై విద్వేష వాఖ్యలు చేసిన మతవిద్వేషి యతీ నరసింగానందపై దేశద్రోహ%శీ% కేసునమోదు చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం బాషా కి ప్రజా సంఘాలు నిరసన తెలుపుతూ ఫిర్యాదు చేశారు. పట్టణ ప్రముఖులు చైతన్య గంగిరెడ్డి,న్యాయవాది వాల్మీకిశివకుమార్, క్రైస్తవ సంఘం మింటూ మనోజ్ పాస్టర్ సూర్య ప్రకాష్, సీపీఐ వినోద్ కుమార్, బీఎస్పీ హనుమంతు, ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రామకృష్ణప్ప , బీసీ సెల్ సత్యసాయి జిల్లా హిందూపూర్ పార్లమెంట్ రామాంజి నేయులు ప్రజా సంఘాల నాయకులు ఈ మత విద్వేష వాఖ్యలపై ఖండిస్తూ మతోన్మాది నరసింగానంద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాలు మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య సామ్యవాద లౌకిక



గణతంత్ర దేశం ఇక్కడ అన్ని మతాలు సమానం రాజ్యాంగం అన్ని మతాలను సంస్కృతులను ఆచారాలను పాటించవచ్చని ఎవరికి నచ్చిన మతాలను అవలంబిస్తూ మత స్వేచ్ఛను ప్రసాదించి%శీ%ది గత కొద్దిరోజుల క్రితం ఉత్తరప్రదేశ్ లోని ఘజియా బాద్ లో యతీ నర్సింగాన%శీ%ద్ అనే వ్యక్తి ఇస్లాం దైవ సందేశహరుడు మొహమ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలైహి వసల్లం వారిని మరియు ఇస్లాం దివ్య గ్రంథం ఖురాన్ ను దూషించి మత సామరస్యానికి దేశ సుస్థిరత కు జాతీయ సమైక్యతకు భంగం కలిగించి దేశ అభివృద్ధికి ఆటంకం కిలిగిస్తూ దేశంలో మత ఉద్రిక్తలకు పాల్పడుతున్నాడు. కావున తమరు ఇతని మీద కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నతుల్ జమాత్ కమిటీ అధ్యక్షుడు దౌలా సాబ్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్,ఉబెదుల్లా హుసేన్, టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు షేక్ షబ్బీర్,సమాజ్ వాది నాయకుడు షౌకత్,మానవ హక్కుల సంఘం రఫీక్,హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జమీల్, వైఎస్సార్ సీపీ అమానుల్లా,సెల్ ఫోన్ అసోషియేషన్ ఇబ్రహీం, ముసవ్విర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

# ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ అక్టోబర్ 10 సూర్య న్యూస్** భ్రమరాంబ మల్లేశ్వరాలయం పాత శివాలయం లో దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. దుర్గాదేవి అవతారంలో





ఉన్న అమ్మవారిని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఎపి ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షులు బొమ్మూ మధు, ఇఓ నటరాజన్ షణ్ముఖ, ప్రధాన అర్చకులు రాచకొండ సుమంత శర్మ, వారికి ఘన స్వాగతం పలికారు. దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే సుజనా చౌదరి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేసి చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పాలకమండలి సభ్యులు నాగోతి గురు, శాంతి, చందు, నాగోతి విజయనిర్మల,శేషుబాబు కూటమినేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నిటికీ మూలం ఆదిపరాశక్తి



**పామిడి అక్టోబర్ 10 సూర్య న్యూస్** దసరా నవరాత్రులు వచ్చిందంటే ప్రతి గడపగడపలోనూ తొమ్మిది రోజులు ఆదిపరాశక్తి అమ్మవారిని దేవాలయంలో ఒక్కొక్క రూపంతో అమ్మవారిని అలంక రించి భక్తులకు దర్శనమిస్తారు అందులో భాగంగానే భోగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గాదేవిగా ప్రసన్న



పార్వతీదేవి అనుంపల్లి గ్రామం సువర్ణ కవచం మహిషీమర్ధాశుని అలంకరించి దర్శనమిచ్చారు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వందలాదిమంది దర్శించుకున్నారు. అనంతరం పలు ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ మహా నవరాత్రుల్లో భాగంగా అన్నిటికీ మూలం ఆదిపరాశక్తి అని భక్తులు విశ్వాస నమ్మకం ఏదిఏమైనా అందరి కోరికలు తీర్చాలంటే ఈ తొమ్మిది రోజుల్లో అమ్మవారి దర్శించుకుంటే వారి కోరికలు తీరుతాయని తెలియజేశారు.

# శ్రమ దోపిడీకి గురవుతున్న యువత..!

### వెట్టి చాకిరి..చాలీచాలని జీతాలు

**పార్వతీపురం అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** యువత శ్రమ దోపిడీకి గురవుతున్నారు. దిక్కు తోచని పరిస్థితుల్లో చాలి చాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారు. ప్రశ్నించే వారే లేకపోవడంతో వారి జీవితాలు వెట్టి చాకిరీకి గురవుతున్నాయి. జిల్లా కేంద్రమైన పార్వతీపురం పట్టణంలో అనేక ఆసుపత్రులు, బట్టలు,బంగారం,ఫ్యాన్సీదుకాణాలు, షాపింగ్ మాల్స్ ఉన్నాయి. స్థానిక యువకులుతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాలనుంచి పెద్దసంఖ్యలో యువతి,యువకులు పనికి వస్తుంటారు. అయితే వీళ్లకు లేబర్ ఆక్ట్ ప్రకారం చాలి చాలని జీతాలు అందుతున్నాయి. ఇతరత్ర సౌకర్యాలుకు కూడా నోచుకోవడం లేదు. వారి వృత్తిలోని పనియే కాకుండా ఇంటి పనులు, సొంత పనులను కూడా వీరితో చేయించుకుంటున్నారు. మరి కొంత మంది దుర్మార్గంగా 2 - 3 గంటలు అదనంగా పని చేయుంచు కుంటున్నారు. పట్టణంలో అనేక పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఉన్నాయి. కొన్ని షాపింగ్ మాల్స్ యాజమాన్యం లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు ఇస్తున్నారు. కొన్ని మాల్స్ లో మాత్రం ఉదయం 9 నుంచి రాత్రి 9 నుంచి 10 గంటల వరకు పని చేయుంచుకుంటూ కేవలం రూ. 5,000-6000 జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నిజానికి జిల్లాలో సరైన పరిశ్రమలు, ఫ్యాక్టరీలు లేవుఈ నేపథ్యంలో దిక్కు దోచని పరిస్థితుల్లో పనిచేస్తున్న యువత శ్రమను అన్ని విధాలా దోచుకొని వారి జీవితాల్లో ఎదుగుదల లేకుండా చేస్తున్నారు. నిజానికి దుకాణాలు మరియు వాణిజ్య సంస్థల్లో పనిచేసే వారికి కనీస వేతనం రూ. 11606.80 ఇవ్వాలి. అలాగే ఆసుపత్రులు , నర్సింగ్ హోమ్స్, క్లీనిక్స్ లో పనిచేసేవారికి కనీస వేతనం రూ. 13253.50 ఇవ్వాలి. హొటళ్లు, రెస్టారెంట్లు, భోజన శాలల్లో పనిచేసి వారికి కనీస వేతనం రూ. 11793.00 ఇవ్వాలి. కాని జిల్లాలో అనేక వ్యాపారస్తులు, వాణిజ్య సంస్థలు యాజమాన్యం కార్మిక శాఖ నిబంధనలను పాటించడం లేదన్నది దాయలేని నిజం. ఈ మేరకు పార్వతీపురం కార్మిక శాఖ అధికారులను సూర్య వెలుగు ప్రతినిధి కార్మికుల చట్టాలు, వారి హక్కులకు సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కార్మిక శాఖ అధికారి మాట్లాడుతూ.. చాలి జీతాలు ఇస్తున్నారని ఎవరైనా పిర్యాదు చేస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు అలాగే కార్మికులు ప్రతి ఒక్కరు కార్మిక చట్టాలుపై అవగాహన కల్గివుండాలని తెలిపారు. వీటికి సంబంధించి కరపత్రాలు ఎల్లపుడు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఫిర్యాదులుకు 94925555023 లేదా 9492555029 అనే చరవాణి నెంబర్లను సప్రదించాలని కోరారు.

# రహదారులకు గ్రావెల్ ఏర్పాటు

**హలహర్వి అక్టోబర్ 10 సూర్య న్యూస్** మండలంలోని నిట్రావట్టి గ్రామం నుండి ఆలూరు కి వెళ్లే రహదారి ఆలూరు నుంచి హొళగుంద రోడ్డు వరకు దాదాపుగా నాలుగు కిలోమీటర్లు వరకు రోడ్డు గుంతలను సర్పంచ్



గాదిలింగప్ప గురువారం ట్రాక్టర్లు ద్వారా గ్రావెల్ తో గుంతలను పూడ్చరు. ఈ సందర్భంగా సర్పంచ్ గాదిలింగప్ప మాట్లాడుతూ హలహర్వి, గూళ్యం,పచ్చరపల్లి,బాపురం మరియు కర్ణాటక నుండి వేలాదిమంది మా గ్రామం నుండి దసరా బన్నీ ఉత్సవాలకు దేవరగట్టకు వెళు _ంటారు. వచ్చే భక్తులకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రావెల్ రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసప్ప, నాగరాజు, తిప్పేస్వామి, గాదిలింగ, అంబ్రిష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోభారీ అన్న సమారాధన

### శ్రీదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని భక్తులకు భారీ అన్న సమారాధన

**పెదన అక్టోబర్ 10 సూర్య న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని వేమవరంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవాలయంలో భారీ అన్న సమారాధన జరిగింది. అమ్మవారిని దుర్గాదేవి గా అలంకారం చేశారు. దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి వాహనంపై ఊరేగింపు చేశారు వివిధ వాయిద్యాలతో బ్యాండ్ మేళం







లతో వివిధ కాళికామాత వేషధారణలతో అమ్మవారు ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపుమహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని అమ్మవారిని ఆరాధించారు ఉదయం 11 గంటలకు అన్న సమారాధన ప్రారంభించారు సాయంత్రం వరకు అన్న సంబరాధనలు వితరణ చేశారు చుట్టుపక్కల గ్రామాల భక్తులు వేలాది సంఖ్యలో అన్న సమారాధనలో పాల్గొన్నారు. అమ్మవారి సమారాధన లో పాల్గొనటానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు మహిళలకు దేవస్థానం ప్రాంగణంలోనూ పురుషులకు రోడ్డుకి ఆఫల వైపునున్న ప్రాంగణంలో ఏర్పాటు చేశారు ఇటువంటి ఒత్తిడి లేకుండా భక్తులు అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు. మునుపెన్నడూ లేని విధంగా భక్తులకు అనుసమారాధము చేసిన ఏర్పాట్లు గురించి ప్రసంచించారు. ఆలయ ఈవో ఏ కొండలరావు ఏర్పాట్లు చేయడంలో మంచి సురుకైన పాత్ర వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో ఇతర సభ్యులతో సమన్వయంతో కలిసి పనిచేసే భక్తుల మెప్పు పొందగలిగారు. తోపులాటలు లేకుండా ప్రశాంతంగా భోజనాలు నిర్వహించడంలో ఈవో కొండలరావు తో పాటు ఉత్సవ కమిటీ పోషించారు. వాతావరణ కూడా అనుకూలించటంతో చల్లటి వాతావరణంలో అన్ని సమారాధన జరిగింది. ఓ పక్క అన్న సమారాధన కోలాటం భజనలు ఆలయపరాంగనమంతా అమ్మవారి కీర్తనలతో జైజైత్వానాలతో మార్మోగింది. ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం భక్తులు అమ్మవారిని కలిసి తమ కోరికలను మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుడ్లవల్లేటి ప్రసాద్, చిట్టి బొమ్మ, మాజీ ఈవో జక్కా ధర్మారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో కొత్త బట్టలు పంపిణీ చేసిన

# మేకపాటి మాల్యాద్రి నాయుడు

**వరికుంటపాడు అక్టోబర్ 10 సూర్య న్యూస్** వరికుంటపాడు మండల పరిధిలో గురువారం జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు గారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా



వరికుంటపాడు గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని , ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా బొగ్గుబట్టీలో పనిచేస్తున్న గిరిజనులు కూడా దసరా పండుగను జరుపుకోవాలనే దృఢ సంకల్పంతో దాతలు ప్రకాశం జిల్లా, పామూరు పట్టణంలో ఉన్న దర్శిసత్యనారాయణ, పోబోలు శివ సహకారంతో బట్టలను సేకరించి గిరిజనులకి వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ మాట్లాడుతూ, దాతల సహకారంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన నర్రవాడ మేకపాటి మాల్యాద్రి నాయుడు కి వరికుంటపాడు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం రాష్ట్ర యూత్ స్టీరింగ్ అండ్ మోనిటరింగ్ ప్రెసిడెంట్ ధనేంకుల వెంకటనవీన్, మండల జనరల్ సెక్రెటరీ పొద మల్లికార్జున, మండల అగ్రికల్చర్ అడ్వైజర్ మట్టే నరేష్, వరికుంటపాడు యూత్ నిఖిల్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అచ్చెయ్యపాలెం గ్రామంలో శ్రీ అరవాలమ్మ తల్లిని దర్శించుకున్న

# శాసనసభ్యులు బత్తుల దంపతులు

**నవరాత్రులు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కుంకుమ పూజా కార్యక్రమం**







**తూర్పుగోదావరి /సీతానగరం అక్టోబర్10 సూర్య న్యూస్:** చీపురుపల్లి పంచాయతీ అచ్చెయ్యపాలెం గ్రామంలో కొలివే ఉన్న శ్రీ అరవాలమ్మ తల్లి గుడి వద్ద దేవి చరణ్ నవరాత్రులు పురస్కరించుకుని నేడు ఏర్పాటు చేసిన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దంపతులు బత్తుల వెంకటలక్ష్మి బత్తుల వందనాంబిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించదానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల వేద పండితులు ఘనంగా ఆహ్వానించారు. అలాగే అమ్మవారికి చీర సారె అందజేశారు. అనంతరం అక్కడే గుడి వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్



**చాగల్లు అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చాగల్లు ఇందిరమ్మ కాలనీలో ఉన్న అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగంగాఈరోజు అష్టమ దినము అనగా 8వ రోజు అమ్మవారి దుర్గాదేవి అలంకారంలో సామూహిక కలశ పూజలు నిర్వహించబడ్డాయి ఈ పూజా కార్యక్రమాలకు చాగల్లు తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్లహరిబాబుదంపతులు మరియు చాగల్లు మండల తెలుగుదేశం అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మరియు తెలుగుదేశం కార్యకర్తలు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.

### నేడే జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించనున్న

# జనసేన రాష్ట్ర నేత సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని క్లాత్ మర్చంట్ హాల్ నందు 9గంలకు నందిగామ జనసేన పార్టీ అధ్యరంలో మెగా రక్తదాన




శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నందిగామ జనసేన పార్టీ నేతలు చెప్పారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మాజీ ప్రభుత్వ విప్ జనసేన నాయకులు సామినేని ఉదయభాను పాల్గొని శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికి సంబదించిన వాల్ పోస్టర్ను గురువారం జగ్గయ్యపేటలోని ఉదయభాను నివాసంలో స్థానిక పార్టీ నేతలతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం ఈ విధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో జనసేన ఆధ్వర్యంలో మరెన్నో మంచి కార్యక్రమాలు చెయ్యాలని సూచించారు అనంతరం నందిగామ జనసేన నేతలు మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదిన పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చెయ్యవలసిన ఈ రక్తదాన శిబిరం రాష్ట్రాన్ని కుదిపివేసిన వరదలు కారణంగా వాయిదా వేయడం జరిగిందన్నారు శుక్రవారం నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సాదుపాటి రాజు కాశీ కిషోర్ యువజన విభాగం ఆవాల భవాని ప్రసాద్ నందిగామ జనసేన నాయకులు పప్పుల భరత్ సాయి పురం శెట్టి నాగేంద్ర, టీం పవన్ ఆర్మీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్దపు హామీలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయి

**మాజీ మంత్రి,జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్**

**సోమందేపల్లి అక్టోబర్ 10 సూర్య న్యూస్** మండల పరిధిలోని పత్తికుంటపల్లిలో పర్యటించి



పంచాయతీకి సంబంధించిన కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ,జిల్లా అధ్యక్షురాలు,పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కే.వి. ఉషాశ్రీచరణ్,ఈ సందర్భంగా ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ అబద్దపు హామీలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ రాబోయే రోజుల్లో ఓటు అనే ఆయుధంతో సరైన గుణపాఠం చెబుతారని ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి



తొక్కిన కూటమి ప్రభుత్వం రాబోయే రోజులలో కూటమి ప్రభుత్వానికి సరైన సమయంలో బుద్ధి చెబుతారని, మాజీ మంత్రి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఉషశ్రీ చరన్ అన్నారు. అనంతరం ఆ గ్రామంలో వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, సీనియర్ నాయకులు రమాకాంత్



రెడ్డి,సోమందేపల్లి సర్పంచ్ భర్త నరసింహమూర్తి,మడ్డి కిష్టప్ప, కో ఆప్షన్ నెంబర్ రఫిక్, ఇమాం వలి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గోవిందమ్మ గారి శీన, సాఫ్ట్వేర్ శ్రీనివాస్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రతన్ టాటా సేవలు స్ఫూర్తి దాయకం

**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణం లోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో రతన్ టాటా



చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ టాటా లాంటి మంచి మనిషి మళ్ళీ పుట్టబోడని కొన్ని లక్షల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న మాములు నిరాడంబర జీవితం గడపటం ఆశ్చర్య కరమనిఎందరో యువకులు జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నేను ప్రత్యేకంగా టాటా వారి యాజమాన్యం, టీసీఎస్ కంపెనీ లో పది సంవత్సరాలు పని చేయడం జరిగింది అని, ఉద్యోగస్తులను సొంత కుటుంబం లా చూసుకోవడం లో వారికి వారే సాటి అని కొనియాడారు. విపత్కర సమయాల్లో దేశానికి విశిష్ట సేవలు అందించారని(ముంబై దాడులు, కొవిడ్ సమయం)దేశ విదేశాల్లో పురస్కారాలు ఎన్నో అనుకున్నారని, ఇప్పటి యువత యావన్మందికి స్ఫూర్తి గా నిలుస్తారని, ఆయన బాటలో నడిచి దేశానికి,సమాజానికి కనీస సేవ చేసుకుంటూ మందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ కు రూ.3.50 లక్షల విరాళం

**సీఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవితమ్మ**


**పెనుకొండ అక్టోబర్ 10 సూర్య న్యూస్** వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం పెనుకొండ నియోజక వర్గ దాతలు అందజేసిన రూ. 3.50 లక్షలను సీఎంఆర్ఎఫ్ కు రాష్ట్ర



బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ అందజేశారు. ఈ మేరకు గురువారం మంత్రిమండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబునాయుడుకు మంత్రి చెక్ లను అందజేశారు. పెనుకొండ పట్టణానికి చెందిన ప్రగతి, రేవతి, బాబా ఫక్రుద్దీన్, దాదా పీర్, బాబా మహిళా గ్రామ సమాఖ్యల్లోని సభ్యులు అందజేసిన రూ. 1.50 లక్షలు, బూదిలి గ్రామానికి చెందిన భ్రమరాంభిక మహిళా సంఘ సభ్యులు ఇచ్చిన రూ. 50 వేలు, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ రూ.లక్ష, పరిగి మండలకేంద్రానికి చెందిన ఇటుక బట్టీ యజమానులు రూ. 50 వేలు... ఇలా మొత్తం రూ. 3.50 లక్షలను సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చిన పెనుకొండ నియోజక వర్గానికి చెందిన దాతలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరికొందరు దాతలు బాధితులను ఆదుకోడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# లంగుపర్తిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**అనంతగిరి అక్టోబర్ 10 సూర్య న్యూస్** మండలంలోని లంగుపర్తి పంచాయతీ మెట్టవలసి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని కే ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో "పొలం



పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని, సర్పంచ్ ఆయా గ్రామాల రైతులతో పంట పొలాలను పరిశీలించారు. సాగు పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. పంటలో దోమ ఉధృతి అధికంగా ఉంటే ఎకరానికి ఇడాక్లోర్ఫిడ్ 17.8 ఈసీ 50 మిల్లీలీటర్ల ద్రావణం పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

# చక్ర సహిత అవతారం అమ్మవారు



**దేవరపల్లి అక్టోబర్ 10 సూర్య న్యూస్** దేవరపల్లి లో చక్రసాహిత విజయ్ దుర్గ అమ్మవారి ఆలయంలో నవరాత్రుల్లో భాగంగా 6వ అవతారంగా అమ్మవారు వేచి ఉన్నారు 6వ అవతారంగా సామూహిక కుంకుమార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో తలగిరి సాయి, కిరణ్, గోగిన ప్రసాద్ఈలాప్రోలు జగదీష్, గోగిన వేణు, పిచ్చుకల సోమరాజు, నాదేళ్ల విజయరాజు, కొరు కూరు, భరత్, యాగంటి పోసిబాబు, వువప్పలపాటి టి దినేష్, కూచిపూడి విష్ణు, గజ్జవరపు, మణిధర్, ఉప్పలపాటి మురళి, పిన్నమని లిఖిత, రవితేజతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వరద బాధితులకు తక్షణమే పూర్తి స్థాయిలో

# నష్టపరిహారం చెల్లించాలి

**: తన్నీరు నాగేశ్వరరావు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం వరద బాధితులకు ఎన్యుమరేషన్ సక్రమంగా చేయకపోవడం వల్ల భాదితులకు అందరికి నష్ట పరిహారం



అందకపోవడాన్ని నిరసిస్తూ బాధితుల పక్షాన గురువారం విజయవాడ గాంధీ నగర్ ధర్నా చౌక్ నందు ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ సమక్షంలో ఒక్క రోజు నిరాహారదీక్ష కార్యక్రమంలో జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు తన్నీరుమాట్లాడుతూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బాధ్యతులకు ఎన్యుమరేషన్ సక్రమంగా జరిపి వారికి సహాయం అందించాలని బాధితుల కష్టాల్లోనూ అవకాశాలు వెతుక్కోవడంలో నారా చంద్రబాబు నాయుడు ఆలిండియా టాపర్ వరదల్లో మునిగిన జనాలకు ఒక్కో పులిహోరా ప్యాకెట్ కి రూ. 367 చొప్పున బిల్లు రాసేసుకున్నారు జనాలకు పస్తులు. తెలుగుదేశం పార్టీ నాయకులకు పరమాన్నాలు బాగుందయ్యా చంద్రం బుడమేరు వరద సహాయక చర్యల్లో భాగంగా చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందని అందులో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రజలకు సహాయం చేయకుండానే చేసినట్లుగా చెప్పి రూ. 534 కోట్లు మింగేసిందని పోస్టులు పెట్టడం తప్పని మీరు చెబుతున్నారు అలా పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా మీరు అంటున్నారు, ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలనే మేము పోస్టు చేస్తున్నాం,అందులో అవినీతి జరిగిందని మేము చెబుతున్నాం,మరి అక్కడ ఎలాంటి అవినీతి జరగలేదని మీరు రుజువు చేయగలరా? దేనికి ఎంత ఖర్చు పెట్టారో లెక్కలతో సహా చెప్పగలరా? వరద సాయంలోనూ తెలుగుదేశం పార్టీ కూటమి నేతలు చేతివాటం,దాతల విరాళాల్ని జేబుల్లోకి వేసుకుని, బాధితులకి భారీగా ఖర్చుపెట్టినట్లు దొంగ లెక్కలు చెబుతు,ఇప్పటికీ సాయం అందక విజయవాడలోని కలెక్టరేట్ వద్ద నిత్యం వేలాది మంది బాధితులు ఆర్తనాదాలు చేస్తున్నారని,మీ కూటమి నేతలకి ఇదేం బుద్ధి నారా చంద్రబాబు నాయుడు? విరాళాల్ని కూడా వదలరా? వరదల్లో ప్రజలకు అధికారులు అందుబాటులో లేరు,ప్రభుత్వం సహాయక శిబిరాలు పెట్టామని కోట్లు ఖర్చు పెట్టామని చెప్పడం పచ్చి అబద్ధం. ముంపు బాధితులంతా దూరంగా ఉన్న చుట్టాల ఇళ్లకు, వేరే ఊళ్లకు వెళ్లిపోయారు. అసలు వరద గురించి ముందస్తు సమాచారమే ఇవ్వని ప్రభుత్వం, సహాయక శిబిరాలు ఎక్కడ పెట్టింది వైయస్ జగన్ హయాంలో వరద నుంచి రక్షణ కోసం రిటైనింగ్ వాల్ నిర్మించి కృష్ణలంకను ముంపునుంచి కాపాడారు. అందుకే అధికారులు ఆ ప్రాంతాల విషయంలో రిలాక్స్‌గా ఉన్నారు అని అండగా ఉండే విధంగా ప్రజలకి అండగా వైఎస్ఆర్సిపి ఉంది, కేవలం ప్రచారాల ఆర్భాటాలు చేయడం తప్ప మీరు చేసింది ఏమీ లేదు. వరద బాధితులకు చివర వ్యక్తి వరకు సహాయం అందే వరకు వైఎస్ఆర్సిపి పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరీ చిన్న, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, సుబ్బాయిగూడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు రాష్ట్ర ఎస్టీ సేల్ ఉపాధ్యక్షులు బద్దు నాయక్ జిల్లా పార్టీలోనే వివిధ అనుబంధ సంఘాల నాయకులు, జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రతన్ టాటా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన

# హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

**పెనుకొండ అక్టోబర్ 10 సూర్య న్యూస్** ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా కు పెనుకొండ పట్టణంలో హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయం నందు ఘనంగా నివాళులు అర్పించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు శ్రీ బి కే పార్థసారథి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్, భారత దేశ జాతిరత్నం శ్రీ రతన్ నోవల్ టాటా, మరణం భారతదేశానికి తీరని లోటు. భారత పారిశ్రామిక రంగానికి కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా, ఆదర్శంగా నిలిచారు, ఆయన నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగంలో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు, ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు, ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు



అనిర్వచనీయం,కోవిడ్ సమయంలో 1500 కోట్ల రూపాయల విరాళం ఇచ్చిన మహనీయుడని తెలిపారు. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను,రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది, ప్రతీ తరానికి



ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 11 అక్టోబర్, 2024

## దేవరగట్టు బన్నీ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

# తెదేపా ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాల ఏర్పాట్లను గురువారం ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరగట్టు ప్రాంతాన్ని ఆయన సందర్శించి స్వామివారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం దేవరగట్టులో అధికారులు ఏర్పాటు చేసిన వివిధ ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహాయ సహకారాలను అందించాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. భక్తులు బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా మరియు శాంతియుతంగా నిర్వహించేందుకు తమ వంతుగా సహాయ సహకారాలను అందించాలని కోరారు. వివిధ శాఖ అధికారులతో చర్చించి ఏర్పాట్లు ఏ విధంగా జరిగాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తెదేప నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ముగియనున్న మద్యం టెండర్లు

**:ఎక్సైజ్ ఎస్ఐ సోమశేఖర్ రావ్**

**ప్యాపిలి అక్టోబర్ 10 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు కొనసాగుతున్న దరఖాస్తు ప్రక్రియ నేటితో ముగియనున్నదని ఎక్సైజ్ ఎస్ఐ సోమశేఖర్ రావు తెలిపారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ మధుసూదన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ సోమశేఖర్ రావ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు ఆహ్వానించిన విషయం అందరికీ తెలిసిందేనని, అక్టోబర్ 11 రాత్రి 7 గంటల లోపు మద్యం దుకాణాల దరఖాస్తు చేసుకునే అవకాశం ముగుస్తుందని ఈ లోగ ఆన్ లైన్ ద్వారా లేదా, మీ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో కానీ మద్యం దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు ప్యాపిలి మండలానికి 3 మద్యం దుకాణాలను కేటాయించగా 34 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మద్యం దుకాణాల దరఖాస్తు కొరకు 2 లక్షల డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, అక్టోబర్ 12వ తేదీన దరఖాస్తులు పరిశీలించి, 14వ తేదీన లక్కీ డిప్ ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరుగుతుందని అక్టోబర్ 16వ తేదీ నుంచి కొత్త మద్యం దుకాణాలు తెరుచుకుంటాయని వివరాలు వెల్లడించారు.



## గోరంట్ల సీఐ శేఖర్ ఆధ్వర్యంలో


# ఆపరేషన్ స్వేచ్ఛ స్పెషల్ డ్రైవ్

**గోరంట్ల అక్టోబర్10 సూర్య న్యూస్** వెట్టిచాకిరీ నిర్మూలనకు పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, లేబర్, మెడికల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్ శాఖల సమన్వయంతో స్థానిక సీఐ శేఖర్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఆపరేషన్ స్వేచ్ఛ పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీఐ శేఖర్ తెలిపారు మండల వ్యాప్తంగా మరియు గోరంట్ల పట్టణంలో కర్మాగారాల్లో, వ్యాపార కూడళ్లలో వెట్టిచాకిరికీ గురవుతున్న వారిని గుర్తించి వారికి పునరా వాసం కల్పిస్తామని, వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. గురువారం గోరంట్ల పట్టణంలోఆపరేషన్ స్వేచ్ఛ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో ఇటుక బట్టీలు, చెప్పుల దుకాణాలు, కిరణాల దుకాణాలు, మెకానిక్ షాపులు, గుజిరి షాపులలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించగా 14 మంది చిన్నారులను గుర్తించారు. వీరిని వెట్టి చాకిరి నుండి విడిపించి, పోలీస్ స్టేషన్కు తరలించి,తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు స్థానిక సీఐ శేఖర్ తెలిపారు. ఈ ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**హొళగుంద అక్టోబర్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కన్నడ ప్రాథమిక పాఠశాలలో మధు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్టీఆర్ సేవాసమితి వారు ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన నెలకొంది. ఈ వైద్య శిబిరంలో మధు హాస్పిటల్ ఎండి డాక్టర్ బి. మనోజ్ కుమార్ గారి సూచనతో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ విశ్వనాథ ఎం డి గారిజే దాదాపు 90 మందికి హృదయ సంబంధిత సమస్యలకు ఉచిత చికిత్స మరియు మందులను అందించడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు మరియు దాదాపు 35 మందికి గుండె పరీక్ష ఉచిత ఈసీజీ స్కానింగ్ ను నిర్వహించారు. మధు హాస్పిటల్ వారి సహకారం మరియు ఎన్టీఆర్ సేవా సమితి వారి సహకారం మేరకు గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించటం ఎంతో హర్షించదగ్గ విషయమని మండల తెదేపా నాయకులు డాక్టర్ తిప్పయ్య, చిన్నహ్యాట శేషగిరి, దుర్గయ్య, పెద్దహ్యాట వీరేష్,ఖాదర్, కురువ మల్లికార్జున, ఆఫీస్ మొహమ్మద్ కబీర్ మరియు ఎన్టీఆర్ అభిమానులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# పెద్దమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**యాడికి అక్టోబర్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో వెలిసిన పెద్దమ్మ తల్లి ఆలయంలో దసరా నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం గురువారం పెద్దమ్మ తల్లి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి పెద్దమ్మతల్లి పాహిమాం పాహిమాం అంటూ భక్తులు పూజించుకున్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచార సంప్రదాయాలను పాటిస్తూ దున్నపోతు ప్రతిమను చేసి బలిదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.







## దేవరగట్టు ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా

# భక్తులు సహకరించాలి

**హొళగుంద అక్టోబర్ 10సూర్య న్యూస్:** దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భక్తులు సహకరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డి.ఎస్.పి వెంకట్రామయ్య, ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్ భక్తలను కోరారు. గురువారం మండలంలోని దేవరగట్టు ప్రాంతంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దేవరగట్టు ఉత్సవాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ విజయదశమి రోజున జరిగే దేవరగట్టు ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కర్రల సమరానికి స్వస్తి పలకాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకోకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. బన్ని ఉత్సవాల కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి లైటింగ్, నీటి సరఫరా, మెడికల్ క్యాంపులు,తదితర ఏర్పాట్లను చేసామన్నారు. ఈ సదస్సులో ఎస్ ఐ బాల నరసింహులు, తహసిల్దారు ప్రసాద్ రాజు వివిధ శాఖల అధికారులు వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ సిబ్బందికి...

# నిత్యవసర సరుకులు పంపిణీ

**పామిడి అక్టోబర్ 10 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి మండలం ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలు మేరకు పామిడి పంచాయతీ కార్యదర్శి గోపాల్ సొంత నిధులతో పంచాయతీ సిబ్బందికి దసరా పండగ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు అనంతరం యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఎంపీడీవో తేజోశ్నా పలు అధికారులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేసే ప్రతి సభ్యుడు తన కుటుంబ సభ్యుడిగా భావించి ప్రతి కార్మికుడు నా కుటుంబ సభ్యుడిగాపంచాయతీ కార్యదర్శి గోపాల్ సొంత ప్రయోజనాలు చేసుకొని ఇలాంటి కార్యదర్శి ఉండటం చాలా సంతోషకరమైన విషయంఅనంతరం పంచాయతీ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ పై అధికారులతో అందరితో కలిసిమెలిసి ఉండే మంచి భగవంతుడు మనకి ఎల్లప్పుడూ సహాయాన్ని అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్, మాజీ పట్టణ కన్వీనర్ బి.మోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పీఠాన్ని దర్శించుకుని పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న

# ఎమ్మెల్యే బత్తుల కుటుంబసభ్యులు

తూర్పుగోదావరి /సీతానగరం అక్టోబర్ 10 సూర్య న్యూస్: చిన్నకొండేపూడి గ్రామంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన అనంతరం మొట్ట మొదటి సారిగా మండ పురుషోత్తం శాస్త్రి పీఠాన్ని కుటుంబసమేతంగా సందర్శించి అమ్మవారిని దర్శించి పీఠాధిపతి ఆశీస్సులు పొందిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల అనంతరం పీఠాధిపతి అయిన మండ పురుషోత్తం శాస్త్రి శాసనసభ్యులు బత్తుల బలరామ్ని శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా దుర్గాష్టమి పూజలు

**మహానంది అక్టోబర్ 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవికి దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక అలంకార పూజలు, నిర్వహించారు. గురువారం 8వరోజు దుర్గాదేవిగా అంకాల పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు రఘుకుమార్ శర్మ, శంకరయ్యలు అంకాల పరమేశ్వరి దేవిని దుర్గా దేవిగా ఆశీనులు గావించి అభిషేకార్చనలు, హెూమాలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. లక్కాకుల భాస్కర్, వెంకటేశ్వరి దంపతులు, తిరుపతి, స్వప్న దంపతులు పూజా దాతలుగా వ్యవహరించారు.



## తీరొక్క పువ్వులతో బయ్యారం మండలంలో

# సద్దుల బతుకమ్మ సంబరాలు

**ప్రకృతిని పూజించే పండుగ**

**మహబూబాబాద్ ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 10 సూర్య న్యూస్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో అంగరంగ వైభవంగా చివరి రోజైనా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ఉట్టిపడేలా ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ అంగరంగ వైభవంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు పెద్దలు చిన్నలు ఆటపాటలు కోలాటలతో ఆడపడుచులు అందరూ కలిసి ఆనందంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసి లు ఉపసర్పంచ్ లు..గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.






## మద్యం షాపులకు ధరకాస్తు

# నేడు చివరి రోజు


**బుక్కరాయసముద్రం అక్టోబర్ 10 సూర్య న్యూస్** బీకేఎస్, నార్పల, గార్లదిన్నే, శింగనమల మండలంలో మద్యం దుకాణాల నిర్వహణ కోసం శుక్రవారం మాత్రమే ధరకాస్తు చేసుకోవాడాపికి అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ నాగ సునీత పేర్కొన్నారు. గురువారం బీకేఎస్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో విలేఖరులతో మాట్లాడారు. శింగనమల, గార్లదిన్నే బీకేఎస్. నార్పల మండలాలకు సంబంధించిన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 షాపులకు గాను ఈ నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు 350 ధరకాస్తులు వచ్చాయన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ధరకాస్తుకు అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 14వ తేదీన మద్యం షాపులకు లాటరీ పద్ధతిన మద్యం దుకాణాలకు కేటాయిస్తామన్నారు. 15వ తేదీన ఎక్సైజ్ పాత పాలసీ రద్దు చేసి 16వ తేదీన కొత్త మద్యం ఎక్సైజ్ పాలసీ మొదలు అవుతుందన్నారు. ఆసక్తి గల వారు ఆన్లైన్లో శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు.



# నివాళులర్పించిన యువ నాయకుడు ఈశ్వర్

**పామిడి అక్టోబర్ 10 సూర్య న్యూస్** టాటా సమస్త అధినేత పద్మ విభూషణ్ మరణించిన విషయం అందరికీ తెలిసినదే అందులో భాగంగానే గుంతకల్లు నియోజవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మామిడి మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ దేశాలు దేశాలు ఆ సమయంలో ప్రతి ఒక్కరు ఇబ్బందులు గమనించి మనసున్న మారాజు వేల కుటుంబాలకి ఆపద్బాంధవుడుగా ఆదుకొని అందరికీ సహాయం చేసిన మహానుభావుడు సహాయాలు మరువలేని అన్నారు అలాంటి మంచి మనిషి మరణించాడు అనే విషయం జీర్ణించుకోలేకపోతున్నామని సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజుష్ణ,గోపాల్,ఆర్ఆర్ రమేష్, ఓబులాపురం వెంకటేష్, వడ్డే ఆనంద్, రాజేష్, దేవరపల్లి దాసు అనుంపల్లి, శీనా, సుంకప్ప, బి మోహన్ కృష్ణ, కొట్టం మాలిక్, శ్రీరాములు, కరూర్ శివశంకర్, జాఫర్, దేంజర్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 10 సూర్య న్యూస్** మిర్యాలగూడలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి



ఆడిపాడిన ఆడపడుచులు, పిల్లలు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ ఈరోజు సద్దుల బతుకమ్మతో ముగిశాయి.తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని అన్నారు.పూలను,ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుతమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటు సద్దుల బతుకమ్మ ఆడారు.

## నవతరం పారిశ్రామికవేత్తలకు
# ఆదర్శప్రాయుడు -పవన్

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 10సూర్య న్యూస్** దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా అస్తమించారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థి స్తున్నానన్నారు. భారత పారిశ్రామిక రంగానికి దీప శిఖల్లాంటి సంస్థల్లో ఒకటి టాటా గ్రూప్. ఈ పారిశ్రామిక సంస్థను రూ.10 వేల కోట్ల స్థాయి నుంచి రూ.లక్షల కోట్ల స్థాయికి చేర్చిన శ్రీ రతన్ టాటా దేశ



పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలక పాత్ర పోషించారు. ఆయన యువతలో ప్రతిభను ఎంతో ప్రోత్సహించారు. స్టార్టప్ సంస్థలకు అండగా నిలిచారు. తన సంపదలో ఎక్కువగా భాగం దాతృత్వ కార్యక్రమాలకే కేటాయించిన దానశీలి రతన్ టాటా. కోవిడ్ విపత్కర సమయంలో రూ.1500 కోట్లు విరాళం ప్రకటించి తనలోని దాన గుణాన్ని చాటారని కొనియాడారు. పారిశ్రామిక రంగంతోపాటు సామాజిక సేవా రంగంలో తనదైన ముద్ర వేసిన రతన్ టాటా నవతరం పారిశ్రామికవేత్తలకు ఆదర్శప్రాయులని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.


## అమ్మవారికి సారే అందజేసి ప్రత్యేక పూజలు సిటీ ఎమ్మెల్యే
# ఆదిరెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్10 సూర్య న్యూస్:** దసరా మహోత్సవంలో భాగంగా దేవి చౌక్ లో జరుగుతున్న ఉత్సవాలకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, ఎమ్మెల్యే ఆదిరెడ్డి దంపతుల తనయుడు ఆదిరెడ్డి జయేష్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలత్రిపుర సుందరి దేవి అమ్మవారికి సారే అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు కార్యక్రమం
# నిర్వహించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** కాకినాడ బోట్ క్లబ్ ఎదురుగా గల కృషి భవన్ నందు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ





ఆధ్వర్యంలో రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎన్ డి ఎ కూటమి అభ్యర్థికి మద్దతుగా పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేణులు జన సైనికులకు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అక్టోబర్ 21- 2021 నాటికి (డిగ్రీ) పట్టా పొందిన (గ్రాడ్యుయేషన్ ) ఆ గ్రామాల కూటమి పార్టీల అధ్యక్షులు బాధ్యత వహించి ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ మంత్రి వర్యులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ టీడీపీ కో ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, వాసిరెడ్డి యేసుదాసు, నురుకూర్తి వేంకటేశ్వర రావు, బొల్ల కృష్ణ మోహన్, బీజేపీ నాయకులు రంబాల వేంకటేశ్వర రావు, పితాని లీల జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు కరేడ్ల గోవింద్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరంగు శ్రీనివాస్, టీడీపీ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు రామదేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్ గ్రామాన్ని సందర్శించిన జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ

**దేవనకొండ అక్టోబర్ 10సూర్య న్యూస్** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామాన్ని జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మరియు జిల్లా మలేరియా అధికారి నూకరాజు



మరియు ఏ ఎం ఓ చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి గతంలో వచ్చిన డెంగు కేసులు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా సర్పంచ్ అరుణ్ కుమార్ తో మాట్లాడి గ్రామంలో శానిటేషన్ పనులపై శ్రద్ధ వహించాలని నీరు నిలువ ఉన్న ప్రాంతాలలోస్ప్రేయింగ్ చేయించాలని ఆయిల్ బాల్స్ వేయాలనివారానికి ఒకసారి స్ప్రే చేయించారని 15 రోజులు ఒకసారి వాకింగ్ చేయించాలని ఈ విధంగా కేసులు తగ్గేంత వరకు చేయించాలని సర్పంచ్ సూచించడం జరిగింది వైద్య సిబ్బంది కూడా గ్రామాలలో ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేయాలని అదేవిధంగా మెడికల్ క్యాంపు వారం రోజులు పాటు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఇందులో వైద్యాధికారులు అరుణ్, జ్యోతి,వెంకటేశ్వర, సాయిబాబా, రంగస్వామి, ఏఎన్ఎంలు ఆశలు %మీా న్రూ% లు తదితరులు పాల్గొన్నారు.

## ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి
# నివాళులు అర్పించిన చంద్రబాబు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 10సూర్య న్యూస్** ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు పుష్పాంజలి ఘటించారు. తన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్దకు విచ్చేసిన చంద్రబాబు... రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ మహోన్నత వ్యాపారవేత్తతో తన సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా ఒక అద్భుతమైన వ్యక్తి అని అభివర్ణించారు. ఆయనతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని వెల్లడించారు. ఆయన ఎల్లప్పుడూ దేశం గురించే మాట్లాడేవారని, తన చేతల ద్వారానూ ఆ విషయాన్ని నిరూపించుకున్నారని చంద్రబాబు వివరించారు. వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు అరుదుగా కనిపిస్తుంటారని పేర్కొన్నారు. ఓవైపు వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూనే, మరోవైపు తన జీవితాంతం సామాజిక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ప్రపంచ ముఖచిత్రంపై భారత్ కనిపించేలా చేశారని, ఓ



పారిశ్రామికవేత్తగా ఆయనకు అమోఘమైన విజన్ ఉందని చంద్రబాబు తెలిపారు. 100 దేశాల్లో టాటా గ్రూపు విస్తరించిందంటే అందుకు రతన్ టాటా కార్యదీక్షే కారణమని అన్నారు. ఏ అంశంలో చూసినా ఏదో ఒక టాటా సంస్థ కనిపిస్తుందని, రతన్ టాటా గొప్పదనం గురించి వివరించడానికి అదే నిదర్శనమని పేర్కొన్నారు. డబ్బు సంపాదించడమే పరమావధిగా పెట్టుకోకుండా, నైతిక బాధ్యతగా ఆ డబ్బును ప్రజల కోసం ఖర్చు చేయడం రతన్ టాటా మంచి మనసును చాటుతుందని వివరించారు. తిరుపతిలో క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించాలని కోరితే, వెంటనే ఆ పని చేశారని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి కూడా ఆర్థికసాయం చేశారని తెలిపారు. రతన్ టాటా భావజాలం ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. యావత్ పారిశ్రామిక రంగాన్ని ఒక వ్యక్తి ఎలా మార్చివేశాడన్న దానికి రతన్ టాటానే ఉదాహరణ అని కీర్తించారు. అటువంటి మహనీయుడైన రతన్ టాటా మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఘనతర వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.

## చౌడేశ్వరీ విరుపాక్షేశ్వర గుడిలో మహాచండి యాగం

**హిందూపురం అక్టోబర్ 10సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని కంసలిపేట లో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారి గుడిలో విరుపాక్షేశ్వర స్వామిని చౌడేశ్వరీ మాతను



ప్రత్యేక అలంకరణతో భక్తులు పూజించారు.గురువారం వేదం పండితుల వేదమంత్రములనడుమ మహాచండియాగం జరిపించారు దేవాంగం సంఘం సభ్యులు పూర్ణ హారతి సమర్పించారు ఈ కార్యక్రమం ఎంతో కమణీయం భక్తి ముక్తికి అధ్యాత్మిక చింతనకు భారతీయ సనాతన ధర్మాలు సంస్కృతి సంప్రదాయాలు మనుషులను అధ్యాత్మికం వైపు మళ్లీస్తాయి ప్రతీక మహామంగళహారతి తీర్థ ప్రసాదములు వాటితోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు సోమశేఖర్,కార్యదర్శి నంజుండప్ప, కోశాధికారి రాజశేఖర్, మునిరంగప్ప, వెంకటస్వామి, మాజీ సిరికల్చర్ అధికారి శంకరప్ప ప్రధాన అర్చకులు నవీన్ శర్మ పెద్ద ఎత్తున భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

**గోరంట్ల అక్టోబర్ 10 సూర్య న్యూస్** పేకాట స్థావరంపై స్థానిక సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆకస్మిక దాడి నిర్వహించి 14 మందిని పట్టుకొని వారి వద్ద నుండి కొంత నగదును ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపారు.స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు... గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గోరంట్ల మండలం వడిగే పల్లి పంచాయతీ పరిధిలోని బోయనపల్లి తండా కు సమీపంలో ఎర్రకొండ వద్ద జరుగుతున్న పేకాట స్థావారం పై స్థానిక పోలీసులు సిఐ ఆకస్మిక దాడి చేసి పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులనుపట్టుకొని,వారివద్ద నుండి లక్షా మూడు వేలా మూడు వందల ఇరవై అయిదు రూపాయల(1,03,325) నగదును మరియు 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు సిఐ శేఖర్ తెలిపారు.

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో...
# ఎస్సి ఎస్టీ లకి చెందిన డిస్సికి దరఖాస్తు

**నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానం: కలెక్టర్ పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం సిటీ అక్టోబర్ 10 సూర్య న్యూస్:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ లకి చెందిన డిస్సికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వసతి తో



కూడిన శిక్షణ అందజేసేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీస్ నుంచీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 5050 ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్సియల్ విధానంలో డీఎస్సీ, శిక్షణ ఇచ్చుటకు నిర్ణయంచడం జరిగిన నేపధ్యంలో ఈ మేరకు ఆసక్తి కలిగిన నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎస్సీ ఎస్టీ శిక్షణ సంస్థల యందు సాంఘిక / గిరిజిన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్ లలో నందు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చిన అనుభవం, గతంలో నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్మెంట్ లో శిక్షణ ఇచ్చిన అభ్యర్థులలోకనీసం 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని, ఇతర నియమ నిబంధనలు కోసం https:// tender.apeprocurement.gov.in ను సందర్శించాలని తెలియ చేశారు.శిక్షణ సంస్థలు నిర్ణీత ఫారం ను 7-10-2024 నుండి డౌన్లోడ్ చేసుకునేందుకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకోవడానికి అక్టోబరు 21 వ తేదీ చివరి తేదీ అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

## రతన్ టాటా మృతితో భారతదేశం
# ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** పారిశ్రామిక దిగ్గజం మానవతా మూర్తి విలువలతో కూడిన వ్యాపారవేత్త రతన్ టాటా అని రతన్ టాటా మృతితో భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ సిటీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంనందు రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి కొండబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన వ్యక్తి రతన్ టాటా ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందారనిగొప్ప మానవతా మూర్తి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తన సంపదలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని ముఖ్యంగా






కరోనా సమయములో భారీ విరాళం అందించారని స్థిరమైన వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసి విలువలతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పరిచారని వ్యాపార రంగంలో చెరగని ముద్ర వేశారని దూర దృష్టితో ఆలోచించి వ్యాపార రంగంలో అడుగులు వేసి సక్సెస్ సాధించారని ప్రపంచ వ్యాప్తంగా 100 కుపైగా దేశాలలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపచేసిన రతన్ టాటా ఎందరికో ప్రత్యక్షంగా పరోక్షంగా మరేందరికో ఉపాధికి కారకులయ్యారని కష్టపడే తత్వం సేవా దృక్పథం ఆయన స్థాయిని పెంచాయిని టాటా కంపెనీ అంటే ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించారనిరతన్ టాటా మృతి యావత్ భారతదేశాన్ని కదిలించిందని భారతదేశం గొప్ప వ్యాపారవేత్తని మానవతా మూర్తిని కోల్పోయిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మల చిన్న, పిన్ పిన్నమరెడ్డి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామతా అవతారం లో అమ్మవారు

**హిదూపురం అక్టోబర్ 10సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధి లోని లేపాక్షి ఆలయంలో నిర్వ హిస్తున్న దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం శ్రీ దుర్గా దేవి రాక్షసుడిని సంహరించే విధంగా దుర్గామాత అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.వేదపండితుల వేదమంత్రాల నడుమ దుర్గాదేవి మూలవిరాట్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేషాపూజలు నిర్వహించడం జరిగింది అభిషేకాలు అర్చనలు నిర్వహించి దుర్గాష్టమి సందర్భంగా రాక్షసుడిని సంహరించే విధంగా దుర్గాదేవిని అలంకరించి



భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ రమనందన్, ఆలయ మేనేజర్ నరసింహామూర్తి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న బోటింగ్ కార్యకలాపాల నిర్వహణ

## పాపికొండలు విహారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు..కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

**బోటింగ్ ఆపరేటర్లు తో సమావేశం**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్10సూర్య న్యూస్:** బోటింగ్ కంట్రోలర్ రూమ్ నందు పాపికొండలు బోటింగ్ గురించి గండిపోచమ్మ బోటింగ్ పాయింట్ నుండి పేరంటాలపల్లి వరకు, పోచవరం బోటింగ్ పాయింట్ నుంచి పేరంటాలపల్లి వరకు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న బోటింగ్ కార్యకలాపాల నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని టూరిజం రాజమండ్రి హబ్ పర్యటక ప్రాంతీయ సంచాలకులు వి స్వామీ నాయుడు తెలియ చేశారు.గురువారం స్థానిక రాజమహేంద్రవరం బోటింగ్ కంట్రోలర్ రూమ్ నందు పాపికొండలు బోటింగ్ గురించి బోట్ ఆపరేటర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు విషయమై పర్యాటకశాఖ అధికారులు ప్రైవేటు బోటు ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి ప్రైవేటు బోటు ఆపరేటరు బోటుకు సంబంధించి పర్యాటక శాఖ నుంచి నిరభ్యంతర పత్రము, ఇరిగేషన్ శాఖ నుండి రూట్ పర్మిషన్ , మారిటైం బోర్డు నుంచి బోటు లైసెన్సు పొంది ఉండాలన్నారు. అవి వాలిడిటీలో ఉండాలని ప్రతి బోటులో లైఫ్ సేవింగ్ మరియు ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఉండాలన్నారు. సిలిండర్లు బోట్లో తీసుకు వెళ్ళరాదని ఓనర్స్ అసోసియేషన్ కి పర్యాటక అధికారులు తెలియజేశారు. ప్రయాణీకుల చిరునామా,



మొబైల్ నెంబర్ తో సహా పూర్తి వివరాలను నమోదు చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఆదేశించారు. పరిమితికి మించి ఓవర్ లోడింగ్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని, ఈ విషయమై నిర్లక్ష్యం గా ఉన్న సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రైవేట్ బోట్స్ లో పనిచేసే సిబ్బందికి అందరికి ఐడెంటిటీ కార్డ్స లు ఇవ్వాల్సిందిగా ప్రైవేట్ బోట్ ఓనర్స్ కి సూచించారు. లైసెన్స్ పొందిన డ్రైవర్లు మాత్రమే బోట్స్ నడపాలని, బోట్లో ప్రయాణించే టూరిస్ట్ లకి, బోటులో పని చేసే స్టాప్ కి అందరికీ ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపారు. బోట్ ప్రారంభం అయ్యే ముందుగా ప్రయాణికులకు ప్రయాణం లో పాటించవలసిన జాగ్రత్తలను తెలపాలని, వాకి టాకీ లను ఛార్జింగ్ లో ఉంచుకోవాలని తెలిపారు. బోట్ వెళ్ళినప్పటి నుంచి తిరిగి వచ్చేవరకు కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజనల్ మేనేజర్ సిహెచ్, పవన్ కుమార్, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్. గంగ బాబు, గండి పోచమ్మ బోటింగ్ కంట్రోల్ రూమ్ మేనేజర్ బి. సాంబశివరావు, రాజేష్, ప్రైవేట్ బోర్డ్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బి. శ్రీనివాసరావు , జి.మురళి రాము,బి రాము,ప్రకాష్ రావు ,మోహన్ రావు , మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 11 అక్టోబర్, 2024

### లేపాక్షి ఆలయ చైర్మన్ నుమర్యాద పూర్వకంగా కలిసిన


## మరవకొత్తపల్లి బీసీ కాలని వాసులు

**చిలమత్తూర్(రూరల్ ), అక్టోబర్ 10 సూర్య న్యూస్.** మండల పరిధిలోని మరకొత్తపల్లి బీసీ కాలనీ వాసులు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానంద స్వామిని మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహం నందు శాలువ పూలమాలతో సత్కరించడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ రామానంద స్వామి మండల వ్యాప్తంగా ప్రజలకు అనేక సేవలు చేస్తూ ప్రజల ఆదరణ దేవాలయలకు తమ వంతు సాయంగా ఎన్నో దేవాలయాలకు మరియు పేద ప్రజలకు తమ వంతు సహాయంగా రామానంద స్వామి ఎంతోమందికి సాయం చేయడంలో ముందుంటాడని కాలనీవాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతి శ్వర్, గంగరాజు, పి గంగరాజు , శ్రీనివాసులు, జి గంగరాజు , అరవింద్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలంలో వైభవంగా దసరా మహొత్సవాలు

### మహాగౌరి స్వరూపంలో శ్రీశైల భ్రామరి...నందివాహనంపై దేవదేవులు








**శ్రీశైలం(దేవస్థానం) అక్టోబర్ 10 సూర్య న్యూస్** శ్రీగిరి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రో త్సవాలు దేదీప్య మానంగా కొనసాగుతున్నాయి. దసరా ఉత్సవాలతో శ్రీశైలంలో ఆధ్యాత్మిక శోభ వెల్లినిరిస్తోంది. స్వామి అమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించుకుని నీరాజనాలు పడుతున్నాడు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం భ్రమ రాంబాదేవి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరించారు. ప్రత్యేక అలంక్షీకృత అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన వేదికపై ఆశీనులను చేశారు. అర్చకులు, పండితులు విశేష పూజలు చేసి, హారతులిచ్చారు. నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ దేవి తెల్లని వస్త్రాలను ధరించి,చతుర్భుజాలను కలిగి ఉంటుంది. ఈ దేవిని పూజిస్తే సకల పాపాలు నశించి, కష్టాలు తొలగి పోతాయని భక్తుల నమ్మకం మహాగౌరి పార్వతీదేవి అవతారం లో శివుణ్ణి భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయడంతో ఆమె శరీరం పూర్తిగా నల్లబడింది. ఆ తప స్సుకు సంతోషించి పరమేశ్వరుడు ప్రసన్నుడై ఆమె శరీరంపై గంగాజలం చల్లాడు. దీంతో ఆమె తెల్లని వర్ణాన్ని (గౌర వర్ణం) పొందింది. ఈ దేవి నాలుగు చేతులలో అభయ, వరముద్రలతో పాటు త్రిశూలం, డమరుకాలను ధరించి ఉంటుంది. రవళ కాంతితో మెరిసే వృషభాన్ని అధిరోహించి భక్త జనకోటికి అభయప్రదానం చేస్తుంది.

**నందివాహన సేవలో దేవదేవులు:-** దసరా మహొత్సవాల్లో భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను వాహనసేవపై అలంకరించారు. అలంకార మండపంలోకి నందివాహనాన్ని అదిష్టించిన స్వామిఅమ్మవార్లను ఆశీనులను చేయించి అర్చ కులు, వేదపండితులు వేదమంత్రో చ్చరణతో ప్రత్యేక పూజా హారతులిచ్చారు. అనంతరం మహాగౌరి దేవికి, నందీవాహనాధీశులైన దేవదేవుళ్లకు ఆలయ ఉత్సవం నిర్వహించారు. కోటాటలు, డప్పు వాయిద్యాలు, కళాకా రుల విచిత్ర వేషధారణలు, సంప్రదాయ నృత్యప్రదర్శ నలతో ఆలయ ఉత్సవం అంగ రంగ వైభవంగా సాగింది. స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించుకుని నీరాజనాలు సమర్పించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు దంపతులు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీశైలంలో నేడు:-** దసరా ఉత్సవాల్లో తొమ్మిదవ రోజైన శుక్రవారం ఉదయం భ్రమరాంబాదేవి సిద్ధిదాయిని అలంకారంలో, స్వామిఅమ్మవార్లు ఆశ్వవాహన సేవలో దర్శనమిస్తారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

**పట్టువస్త్రాల సమర్పణ:-** దసరా మహొత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

### పొదలకూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్‌ను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు అక్టోబర్ 10 సూర్య న్యూస్** సురాయిపాలెం ఇసుక యార్డును జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం పొగలుకూరు మండలం సురాయపాలెం ఇసుక యార్డ్ లో క్షేత్రస్థాయిలో ఇసుక పంపిణీ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇసుక రవాణాకు వచ్చిన టిప్పర్ డ్రైవర్లతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇసుకను ఎవరు బుక్ చేసుకున్నారు. ఎక్కడికి తీసుకెళ్తున్నారు. లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుంది మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఏపీ సాండ్ మేనేజ్మెంట్ ఆన్లైన్ పోర్టల్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని సూచించారు. ఇసుక యార్డులో ఎంత మేర ఇసుక నిల్వ ఉంది.... ప్రతిరోజు ఎంత సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.





**ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ:-** పొదలకూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ ఆనంద్ తనిఖీ చేశారు. మద్యం పాలసీ కి సంబంధించి మద్యం దుకాణాల కేటాయింపునకు జరుగుతున్న దరఖాస్తుల ప్రక్రియను ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. పొదలకూరు ఎక్సైస్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మద్యం దుకాణాలకు గాను ఇప్పటివరకు 320 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.

# కావ్య కృష్ణారెడ్డి వచ్చాకే కావలిలో దాడులు..!

పద్ధతి మార్చుకోకపోతే ప్రతి చర్య తప్పదు..?...దామిశెట్టి కుటుంబం పై జరిగిన దాడిని ఖండించిన కావలి మాజీ ఎమ్మెల్యే

పోలీసులు న్యాయం చేయకపోతే బాధితులతో రోడ్డు ఎక్కుతాం...ఎవరి స్థాయిలో నాయకులు వారు బుక్ మైంటైన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు

కొత్త సంస్కృతికి నాంది పలుకుతున్నారు...జనసేన టిడిపి కలిసి వైసిపి నాయకులు పై దాడి చేశారు..!

రేపటి నూతన ప్రభుత్వం ఏర్పడితే ప్రతి చర్యకు సిద్ధంగా ఉండండి...నిండితులను పోలీసులు కఠినంగా శిక్షించాలి

వైయస్ఆర్సీపీ నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్

**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 10 సూర్య న్యూస్** దామిశెట్టి మల్లికార్జున్ పై జరిగిన దాడిని కావలి మాజీ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఖండించారు వేపకాయ మిల్లులో తన పని చేసుకుంటున్నా సమయంలో







వచ్చి పదిమంది తనపై దాడి చేశారని విచక్షణ రహితంగా కొట్టడంతో పరిస్థితి విషమించడం వల్ల నెల్లూరులోని బొల్లినేని హాస్పిటల్ లో చేర్పించారు అయితే ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సర్వేపల్లి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి దామిశెట్టి మల్లికార్జున రావు ను వారు పరామర్శించారు. జరిగిన దాడి గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మరియు సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నుండి వైఎస్ఆర్సిపి పై కక్ష సాధింపు చర్యలు చేస్తుందని విచక్షణారహితంగా వారిపై దాడులు చేస్తూ పట్టణం ను జిల్లాన్ని భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు.. నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరారు.. అలాగే జనసేన టిడిపి కలిసి వైసిపి నాయకులు పై దాడి చేసిన ఘటనలో పోలీసులు న్యాయం చేయకపోతే బాధితులతో సహా రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు.. అనంతరం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణంలో కొత్త సంస్కృతికి నాంది పలుకుతున్నారని జనసేన టిడిపి కలిసి వైసిపి నాయకులు పై నిన్న వేపకాయ మిల్లులో దామిశెట్టి మల్లికార్జున్ తమ పని చేసుకుంటుండగా ముసుగు వేసుకొని వచ్చి పది మంది అతను విచక్షణాలహితంగా కొట్టారని,చెప్పారు. తీవ్ర రక్తస్రావంలో ఉన్న అతను నెల్లూరు తరలించారని తెలిపారు.. గత ప్రభుత్వంలో ఎప్పుడు ఇలాంటి దాడులు తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చూడలేదని అయితే కేవలం కూటమి ప్రభుత్వంలో కావ్యకృష్ణారెడ్డి గెలిచిన అనంతరం ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.. రేపటి నూతన ప్రభుత్వం ఏర్పడితే ప్రతి చర్యకు సిద్ధంగా ఉండాలని ఇతవు పలికారు. నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించకపోతే వైఎస్ఆర్సిపి తరఫున ఎంత దూరమైన పోరాడుతామని హెచ్చరిక చేశారు.. పద్ధతి మార్చుకోకపోతే ప్రతి చర్య ఉంటుందన్నారు. ఎవరి స్థాయిలో వారు బుక్ మైంటైన్ చేసేందుకు వైఎస్ఆర్సిపి నాయకులు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జిల్లాలో వైయస్ఆర్సీపీ నాయకులు పై సానుభూతిపరుల పై మీడియా పై అనేక దాడులు జరిగాయని తెలిపారు. అయితే ఎల్లకాలం ప్రభుత్వం ఒకరిదే ఉండదని రేపటి రోజు ప్రభుత్వం మారితే ఇలాంటి చర్యలకు మేము కూడా దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. పద్ధతి మార్చుకొని కూటమి ప్రభుత్వం అధికారంలో రావటానికి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన అన్నారు. దాడి ప్రతి దాడి మంచి పద్ధతి కాదని..కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా హామీలపై దృష్టి పెట్టకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. తమ ప్రభుత్వములో కులం చూడలేదు మతం చూడలేదు ప్రాంతం చూడక సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరువు చేశామని తెలిపారు. ఇకనైనా కూటమిలో ఉన్న నాయకులు పద్ధతులు మార్చుకోకపోతే తమ రియాక్షన్ వేరుగా ఉంటది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావలి నెల్లూరు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ ఏపీఎంకు ఘన సన్మానం

**మంత్రాలయం అక్టోబర్ 10 సూర్య న్యూస్** మంత్రాలయం మండల ఏపీఎం గా పని చేస్తున్న జయశ్రీ ఎమ్మిగనూరు కు బదిలీ కాగా ఆమె స్థానంలో కౌతాళం లో పని చేస్తున్న రాజశేఖర్ ఏపీఎం గా పదవి బాధ్యతలు స్వీకరించారు. బదిలీ పై వెళ్లిన జయశ్రీ కి గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి సభకు హాజరై జయశ్రీ కి స్వామి వారి మొమెంటో అందజేసి సత్కరించారు. అదే విధంగా వెలుగు కార్యాలయం సిబ్బంది వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి కి శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను జి. భీమారెడ్డి ఆదేశించారు.



### దేశం మరువలేని ఆణిముత్యం రతన్ టాటాకు

## భారతరత్న ఇవ్వాలి

**తెదేపా మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్**



**దేవనకొండ ఆగష్టు 10సూర్య న్యూస్** దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు అని దేవనకొండ తెదేపా మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తి ,ఆదర్శం దేశాన్ని నిర్మించిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా భాగస్వామ్యం చాలా కీలకం భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో రతన్ టాటా అది కీలక పాత్ర తమ ఆదాయంలో 65% సమాజం కోసం ఖర్చు పెట్టినటువంటి ఏకైక సంస్థ టాటా గ్రూప్ వీటిలో ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన ,ఉద్యోగం,ఉపాధి ,మహిళా సాధికారత ,మహిళల అభివృద్ధి లాంటి అనేక కార్యక్రమాలు సమాజంలో తమ వంతు సహకారం అందించడం జరిగింది విలువలతో కూడిన వ్యాపారాన్ని సమర్థవంతంగా 100 దేశాలకు పైగా విస్తరించడం జరిగింది భావితరాలకు ఆయన ఒక స్ఫూర్తి నాంది మరియు పునాది.

### సురాయపాలెం ఇసుక రీచ్ ను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు అక్టోబర్ 10 సూర్య న్యూస్** ఎంతో పేరు ప్రఖ్యాతలు గల మహమ్మదాపురం బీసీ బాలుర వసతి గృహాన్ని మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పొదలకూరు మండలం మహమదాపురం దొడ్ల శంకరమ్మ బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. దాతలు దొడ్ల కుటుంబ సభ్యులు సొంత నిధులతో ఇంత పెద్ద పాఠశాలను ఈ గ్రామంలో నిర్మించడం జిల్లాకే గర్వకారణంగా ఆయన కొనియాడారు. ప్రభుత్వం పరంగా అవసరమైన నిధులను సమకూర్చి ఈ విద్యా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. బీసీ బాలపర వసతి గృహం ఆవరణలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం, సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా సంస్థలను అన్నింటినీ కలిపి అన్ని వసతులతో మోడల్ విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ల్యాబ్స్, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక వసతుల ను కల్పించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. గ్రామస్తులందరూ కూడా ఈ గొప్ప కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత బీసీ బాలల వసతి గృహంలో నిర్మించిన నూతన భవన నిర్మాణాలను దాత దొడ్ల శేషారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఇన్చార్జి హెచ్ఎం సునీత, విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు గ్రామస్తులు ఉన్నారు.







# పాత శివాలయానికి మీడియా అవసరం లేదా...?

### ఎమ్మెల్యే..ఆర్టీసీ చైర్మన్.. బిజెపిజిల్లా అధ్యక్షుడు..టిడిపి నేతలు

### ఆలయానికి విచ్చేస్తున్న సరే మీడియాకి ప్రజలకి సమాచారం లేని పాత శివాలయం దేవస్థానం అధికారి

**విజయవాడ అక్టోబర్ 10 సూర్య న్యూస్** అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఆలయం బ్రాహ్మణుని వీధిలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి శివాలయం దేవస్థానంని. మీడియా పక్కన పెట్టిందా..??? లేక దేవస్థానం అధికారి.. ఉద్యోగులు పాలకమండలి వారు మీడియాని పక్కన పెట్టారా.????.. ఎక్కడ లోపం.. ఎంతో చరిత్ర పాత శివాలయం దేవస్థానం చరిత్ర అందరికీ తెలిసిందే. కానీ కొన్ని సంవత్సరాలు క్రితం ఈవోగా వచ్చినటువంటి కొందరు వ్యక్తులు పెద్ద ఎత్తున అవినీతి చేసిన ఆ విషయాలను కొన్ని పత్రిక వారు ఆధారాలతో సహా తెరపైకి తీసుకొచ్చి అవినీతిని రెండు కోట్ల రూపాయలు జరిగిందని చూపించారు.. ఈ అవినీతి విషయంపై దేవాదాయ శాఖకు సంబంధిత ఉన్నత అధికారులు ఎంక్వయిరీ ఏసి అవినీతి చేసిన అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది.. ఆ తర్వాత వచ్చిన ఈవోలు మరి కొంతమంది ఎప్పుడు వస్తున్నారు.. ఎప్పుడు ట్రాన్స్ఫర్. వెళ్ళిపోతున్నారు..ఇలాంటి విషయాలు ఏమీ కూడా పత్రిక విలేకరులకు గాని ప్రజలకు గాని లేక ఉన్నత అధికారులకు గాని సమాచారం చెప్పడం లేదు... అంటే అక్కడ అవినీతి ఇంకా జరుగుతుందని అర్థం.. 2024 సంవత్సరం లో జరిగిన దసరా శరన్నవరాత్రి మహొత్సవ



కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రివర్యులు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి మరియు. మాజీ ఎంపీ..ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్. కొనకళ్ళ నారాయణరావు..బిజెపి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు విచ్చేశారు. దేవాలయానికి స్థానిక ఎమ్మెల్యే వచ్చి వెళ్లినా సరే ఆ సమాచారాన్ని ఎటువంటి పత్రికలకు ఎటువంటి ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకుగానీ. సమాచారం లేదు.. అంటే దీనిపైన దేవదాయ శాఖ మంత్రి మరియు దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సాగించాలి. ఇక్కడికి వస్తున్నటువంటి ఈవోలు కి స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎంపీ ఫోటో కాల్ పాటించాలని బాధ్యత కూడా ఊహించటం లేదు. ఇక్కడికొస్తున్నటువంటి ఈవోలు అవినీతిపరులు. తిమింగలాలే ఉన్నారు. ఒక మహిళ ఈవో రెండు కోట్లు అవినీతి చేసింది. మరొక ఈవో వైఎస్సార్సీపీ మాజీ మంత్రి అండతో ఐదు కోట్లు అవినీతికి పాల్పడ్డాడు మరొక ఈవో స్వామివారి ఆస్తులను సొంత ఆస్తులుగా భావించి అవినీతికి పాల్పడ్డాడు. ఈ విషయాలన్నీ కొన్ని పత్రికల్లో వాస్తవాలతో వచ్చినవి ఈ విషయాలపై దేవదర్శక ఎంక్వయిరీ చేసి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ఈవో పై పూర్తి వివరాలు రేపటి సంచికలో....